
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 05, ఆగష్టు 2024 16 పేజీలు

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

# కల్పించేందుకు కృషి చేస్తా

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :*

చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేదుకుగాను నల్లగొండ జిల్లా కేంద్రంలో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

16లో...



## రహదారులకు

# మహర్దశ

**రూ.232 కోట్లతో రహదారులు విస్తరణతో పాటు హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణాలు**

**అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి**

**అభివృద్ధిలో తమదైన మార్కు చూపిస్తున్న ఉత్తమ్ దంపతులు**

16 లో..



*ప్రభాతవార్త, సూర్యాపేట:*

హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధిపై మరోసారి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు తమదైన చెరగని ముద్ర వేసుకున్నారు. దశాబ్దాకాలంగా ఈ రెండు నియోజకవర్గాల ప్రజలను పట్టి పీడిస్తున్న రహదారుల నిర్మాణాల విస్తరణ, పటిష్టవంతం చెయ్యడంతో పాటు బ్రిడ్జి పునర్ వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు టైంబాండ్ ప్రోగ్రాం పెట్టుకుని అధికారంలోకి వచ్చిందే తడవుగా శనివారం సాయంత్రం 232 కోట్లు నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేస్తూ జీవో విడుదల చేయించారు. ముందెన్నడూ లేని రీతిలో ఈ రెండు నియోజకవర్గాలకు ఇంత పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయిస్తూ జీఓ విడుదల చేయించిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యు రాలు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి దంప తులు అభి వృద్ధిలో తమదైన మార్క్ వేసుకోవడం ఇక్కడ ప్రత్యేకం తమకు ఈ రెండు నియోజకవర్గాలే కళ్ళు, చెవులు అని తమను ఆదరిస్తే నియోజకవర్గాలను అద్దాలుగా తీర్చి దిద్దుతామంటూ ఎన్నికల ప్రచారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతీ దంపతులు చేసిన వాగ్దానం అతి తక్కువ కాలంలో అమలులోకి రావడం అటు కోదాడ ఇటు హుజూర్నగర్ నియోజక వర్గాల లోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలలో భాగంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న కోదాడకు బైపాస్ రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ అప్పటికే కోదాడ పట్టణంలో ఉన్న పూర్వ జాతీయ రహదారిని విస్తరించి అదే రహదారిని పటిష్టం చేయాలన్న నిర్ణయంతో నిధులు

## నిండు వర్షాకాలంలో నిండని

# రిజర్వాయర్



**సాగునీళ్ళ కోసం కన్నీటి పర్యంతమవుతున్న కర్షకులు**

**చోద్యం చూస్తున్న అధికారయంత్రాంగం**

**ముందుకు సాగని నిర్మాణ పనులు**

9 వ పేజీ లో..

*గుండాల, ప్రభాతవార్త ::*

నిండు కుండలా గోదావరి తల్లి ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తున్నా .. చెంతనే ఉన్న నవాబుపేట రిజర్వాయర్‌లోకి చుక్క నీరు రావడం లేదు. ప్రభుత్వం గత 15 యేండ్ల కింద గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల, మోత్కూరు, ఆత్మకూరు మండలాల పరిధిలోని వ్యవసాయ రైతాంగానికి త్రాగునీరు వనరులను రప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు నవాబుపేటలో రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. యేండ్లు గడిచిపోతున్నా, నేతలు మారుతున్నా ఈ రిజర్వాయర్ దశ దిశ

## యాదాద్రి దేవస్థానం ఎలక్ట్రికల్ ఈఈ

# రామారావుపై సస్పెన్షన్ వేటు

8 లో..

**అవినీతికి పాల్పడడంతో కొరఢా వేసిన ఈవో భాస్కరరావు**

**అవినీతి అధికారులు, సిబ్బందిల్లో మొదలైన గుబులు**

**ఈవో పనితీరు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు**



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న అవినీతికి పాల్పడిన అధికారి ఎలక్ట్రికల్ ఈఈ ఊడెపు రామారావుపై ఆలయ ఈవో భాస్కర్

## స్వచ్ఛదనం

# పచ్చదనం

8లో...

**నేటి నుంచి 9 వరకు గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యేక కార్యాచరణ**

*చిట్యాల రూరల్, ప్రభాతవార్త:*

ఇది వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు పెంచి సంరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాలకు ప్రయోజన కరంగా ఉంటుంది. పరిసరాలను పట్టించుకోకుంటే అనారోగ్యం



## శ్రావణ మాసం వచ్చింది

# సందడి తెచ్చింది



16లో...

*చిట్యాల రూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త:*

మూడంతో మూడు నెలలు నిలిచిపోయిన శుభ కార్యక్రమాలు సోమవారం నుంచి మళ్ళీ ప్రారంభం కానున్నాయి. ఈనెల 5వ తేది నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. ఈనెలలో పండగలు చాలా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 27 నుంచే మొదలైన శుక్ర పాఢ్యమి జులై ఆరోతేదిన ఆషాడ శుద్ధ పాఢ్యమి వరకు ఉంది. ఇది ఉండగానే మే 5వ తేది నుంచి గురు మౌఢ్యమి మొదలైంది. దీంతో మూడునెలలు కార్యక్రమాలు లేకపోవడంతో వాటిపై ఆధారపడే వృత్తిదారులు, వ్యాపారులు ఉపాధికి ఇబ్బంది పడ్డారు. మంటపాలు అలంకరణ చేసేవారు మొదలుకొని పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, ఈవెంట్ల నిర్వాహకులు, వస్త్ర దుకాణాలు,

2లో...

## పరోపకారమే లక్ష్యంగా

## పింగళన్న సేవాదళ్ సంస్థ

# ప్రయాణం



# పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తా: ఎమ్మెల్యే బిఎల్ఆర్

## - టిఎస్‌సిపిఎస్ఈయు చేయూత

మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త

సిపిఎస్ విధానం రద్దు అంశం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అదివారం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రిటైర్డ్ సిపిఎస్ ఒకేషనల్ ఉపాధ్యాయులు ఎద్దుఉపేంద్రం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో సేకరించిన 3లక్షల రూపాయల అర్థిక సహాయాన్ని స్థానిక ఎంవిఅర్ గార్డెన్‌లో వారికి కుటుంబానికి ఎమ్మెల్యే, ఉపాధ్యాయుల సంఘాల నాయకులతో కలిసి చెక్కును అందజేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లా డుతూ నూతన పెన్షన్ విధానంతో రిటైర్డ్‌మెంట్ అనంతరం వృద్దాప్యంలో పెన్షన్ సౌకర్యంలేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, పాత పెన్షన్ పునరుద్దరణకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ నూతన పెన్షన్ పథకం అమలు చేసిన 1 సెప్టెంబర్ 2004 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు మరణించడం జరిగిందని, ఉద్యోగాలపై అధారపడిన చాలా కుటుంబాలు రోడ్డున పడ్డారన్నారు. సిపిఎస్ విధానం అమలు చేయడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అర్థిక, అరోగ్య భద్రత లేకపోవడంతో తీవ్ర వత్తిడికి గురవుతున్నారన్నారు. 317 బాధితుల సమస్యలకు పరిష్కారం చూపి, దశాబ్ధకాలంగా పెండింగ్‌లో ఉన్న 30వేల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. టిపిసిసి అధికార



ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్థన్‌రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజస్థాన్, చత్తీస్గడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో మా పార్టీ ఏ విధంగా ఎన్ఎస్‌పిను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించిదో అదే మాదిరిగా తెలంగాణలో కూడాలో నూతన పెన్షన్ స్కీమ్, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను తిరిగి ప్రవేశపెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేష్‌గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, ఉపాధ్యక్షులు సురేందర్‌సింగ్ ఠాగూర్, జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, విజయ్, ఫంకజ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొరివి కృష్ణ, ఫారూక్, బాలునాయక్, బొడ్డు బంగారుయాదవ్ పాల్గొన్నారు.

# మల్టిపుల్ అవార్డు విజేతగా లయన్ జైన రమేష్

జనగామ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :




లయన్స్ అంతర్జాతీయ సంస్థ విజేతగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన లయన్ జైన రమేష్ విజేతగా నిలిచారు. లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320 మల్టిపుల్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని కేవీఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో జనగామ జిల్లాలో చంపక్‌హిల్స్‌లో 365రోజులు ఉచిత అల్పాహార వితరణ చేసినందుకు గాను జనగామ జిల్లాకేంద్రానికి చెందిన జైన రమేష్ కి మల్టిపుల్‌స్థాయి అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా మల్టిపుల్ విజేతగా నిలిచిన జైన రమేష్‌ను జనగామ జిల్లా 320ఎఫ్ లయన్ పెద్దలు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశురాములు, లయన్ పజ్జూరి గోపయ్య, లయన్ చిర్ర ఉపేందర్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, కె.రాజశేఖర్‌రెడ్డి తదితరులు అభినందించారు. హెచ్ఎంకే ఫోటో

# పరోపకారమే లక్ష్యంగా పింగల్ అన్న సేవాదళ్ సంస్థ ప్రయాణం

మొదటి పేజి తరువాయి

## స్ఫూర్తిగా నిలుస్తున్న సేవాదళ్ సంస్థ

ప్రభాతవార్త - బీబీనగర్

"ప్రస్తుత కాలంలో ఇతరులకు మంచి చేసే గుణం ఉండటం సాధారణమైన విషయం కాదనే సంగతి తెలిసిందే. అలాంటి మంచి మనస్సు





కొంత మందికి మాత్రమే ఉంటుందని చెప్పోవచ్చు". వాళ్లంతా ఆపర కుబేరులు కాదు.. లక్షల జీతాలు వచ్చే ఉద్యోగాలు లేవు. పెద్ద పెద్ద కంపెనీల తోడ్పాటు అంతకన్నా లేదు..అయితే నేం పరులకు సేవ చేయడానకి ఆస్తులు అంతస్తులు లక్కర్లేదని స్పందించే గుణం ఉంటే చాలు.. అని నిరూపించారు ఆ నలుగురు..మానవ సేవే మాధవ సేవ అంటారు సేవలతోనే నిజమైన సంతృప్తి కలుగుతుందని ఆలోచనతోనే సామాజిక సంస్థ నెలకొల్పేందుకు ఊపిరి పోసుకుని పింగల్ అన్న సేవాదళ్ సంస్థను నెలకొల్పారు. మండల కేంద్రానికి చెందిన నలుగురు య ఉవకులు మమ్మద్ మోహినోద్దిన్, ఎలుగల నరేందర్, కాసుల రఘునందన్‌గౌడ్, తుమ్మల



నరసింహారెడ్డిలు మానవతా దృక ్పధంతో సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేశారు. ఆర్థిక ఇబ్బందులతో కొందరు నిరుపేదలు కడుపునిండా తినడం లేదని, తెలుసుకుని తమ వంతు సాయం అందించాలని సంకల్పించి తమకంటూ ఒక వేధిక ఉండాలని భావించి పింగల్ అన్న సేవాదళ్‌ను స్థాపించి నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించి ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికి సుమారు 150 కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని, నిత్యవసర



సరుకులను, విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సైకిళ్ల పంపినీ, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేశారు. రక్తదాన శిబిరాలను, కరోనా కష్ట కాలంలో ప్రయాణికులకు ఆహారాన్ని అందజేశారు. పింగల్ అన్న సేవాదళ్ సంస్థను స్థాపించిన అనతి కాలంలోనే అందరి ప్రశంసలు పొందుతూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ సొంత లాభం కొంత మానుకుని సేవలు చేస్తే ప్రేమను పంచుతూ పలువురికి సహాయాన్ని అందిస్తున్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన రెడ్డి సంఘం నాయకులు

హసన్ పర్తి, ఆగస్టు 4, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో హసన్ పర్తి రెడ్డి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి కులస్తుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో జరగనున్న నీట్ ఎంబీబీఎస్ కౌన్సిలింగ్‌లో ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా రెడ్డి సంఘానికి కావలసిన అభివృద్ధి నిధులను వెంట వెంటనే విడుదల చేసి వారి అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఓసీ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు పాడి గణపతి రెడ్డి తెలిపాడు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో వీసం సురేందర్ రెడ్డి, ఎడెల్లి రాజిరెడ్డి, వెలుగట్టి రాజిరెడ్డి, తిప్పరి రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన రాంపూర్ జట్టు

ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త:

స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏటూర్‌నాగారం పోలీసులు ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మండలం నుండి మొత్తం 24 జట్లు తలపడగా, రాంపూర్, రొయ్యూరు జట్లు ఫైనల్‌కు చేరుకోగా, ఫైనల్‌లో రాంపూర్ జట్టు విజయాన్ని కవశం చేసుకుంది. రెండవ స్థానంలో రెండవ జట్టు నిలిచింది.



# లక్ష్మీదేవిపేటలో పారిశుద్ధ్య చర్యలపై స్పెషలాఫీసర్ ఫోకస్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: స్పెషలాఫీసర్, ఏపీఎం రవి

ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

గ్రామంలోని ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్య చర్యల స్పెషలాఫీసర్ రవి గ్రామస్థులకు సూచించారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్‌లు, డంపింగ్ యార్డు తదితర ప్రదేశాలలో చెట్లు, చెత్త చెదారం తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇంచార్జ్ రవి ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో చెత్తా చెదారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల బారి నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమలు కుట్టటం వలన డెంగ్యూ, మలేరియా వ్యాధులు వస్తాయని ఆయన తెలిపారు. జ్వరం వస్తే వెంటనే అప్రమత్తమై గ్రామంలోని ఏఎన్ఎం సెంటర్‌లోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, కారోబార్ గోస్కుల లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి

సెప్రసీ కాలనీలో మైళిక సదుపాయాలు కల్పించాలి

: స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని లెప్రసీ కాలనీ, పీర్లగుట్ట దగ్గర బేతెస్థ మినిస్ట్రస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆద్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 40 కుటుంబాలకు దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి పాల్గొని దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్లాప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనియాద రమేష్ మాట్లాడుతూ కాలనీలో మౌళిక సదుపాయాలు, డ్రైనేజి, మరుగుదొడ్లు, సిసి రోడ్లు, నల్లా కనెక్షన్లు లేక ఇబ్బందులకు గురౌతున్నారని, వారికి మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. చెత్త డంపింగ్ యార్డు సమీపంలో ఉండటంతో దుర్వాసన వస్తుందని, దోమలతో ఇబ్బందులకు గురౌతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ లెప్రసీ సొసైటీ అధ్యక్షురాలు వీరముష్టి యల్లమ్మ(ఏస్తెరమ్మ), లెప్రసీ కాలనీ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ సొసైటీ ఉపాధ్యక్షులు మెర్రిగాడి నర్సింహా, సహాయ కార్యదర్శి వీరముష్టి ఆంజనేయులు (ఆమోస్), పెంటయ్య, ఎండి.అజీజ్, సోమయ్య, లింగమయ్య, ఉపేందర్, పాస్టర్ కిఒండేటి లాజర్, పాస్టర్ ఏర్పుల క్రిష్టఫర్, పాల్వాయి అజయ్, కిషన్‌కుమార్, చిందం వెంకటేశం(నెహెమ్యా) తదితరులున్నారు.

## కేరళ వరద బాధితుల సహాయార్థం నిధి సేకరణ

*చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*




కేరళ ప్రాంతంలో వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సమాయంగా సిపిఎం పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం పట్టనంలో వరద సహాయ నిధి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ కేరళలో వర్షాలతో కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది మృతి చెందారని, వేలాది మంది నిర్వాసితులయ్యా రన్నారు. వారిని ఆదుకునేందుకు తమవంతు సహాయంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, మండల కార ్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, నాయకులు ఆకుల ధర్మయ్య, ఆదిమూలం నందీశ్వర్, ఎర్ర ఊషయ్య, కొండె శ్రీశైలం, తూర్పునూరి మల్లేశం, బోయ యాదయ్య, యాట బాలరాజు, జక్కిడి రమణారెడ్డి తదితరులున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

*కోదాడ ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ సాయి గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట, మహాదేవపురం గ్రామంలో బోనాల ఉత్స వా లను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువన గిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, దండెం ప్రభాకర్, బద్దం వాసుదేవరెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, పాలకూర జంగయ్య,గంగదారి శంకరయ్య, రంగోళ్ల సత్యనారాయణ తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సన్‌రైస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలోని చెట్టేపల్లి ఆదిత్య, మాధురీల తల్లిదండ్రులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వారి కుటుంబం నిరుపేద కావడంతో అమ్మమ్మ, తాతయ్య ఇంట్లోనే ఉంటున్నారు. స్థానికులు ట్రస్టు సభ్యులు ఆల్వా వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ట్రస్టు ఆధ్వర్యంలో పిల్లల చదువుల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సుందర్‌రావు, ఆల్వా వీరారెడ్డి, శ్రీకాంత్, దేవేందర్, ఐలయ్య, బంగారు బాబు, లింగస్వామి తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

*చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. 32 ఏళ్ల చిన్ననాటి జ్ఞాపకాలను రోజంతా నెమరు వేసుకుంటూ మిత్రులంతా ఆనందోత్స వాల మధ్య వేడుకలను నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులైన వాకిటి ప్రతాప్‌రెడ్డి, పంతంగి రంగారావు, ప్రసాదరావు, పాండురంగ విఠల్, ధనుంజయ్య, ఊడుగు ఊషయ్య తదితరులపై పూలను చల్లుకుంటూ వేధికపైకి సా ్వగతం పలికిన అనంతరం ఘనంగా సత్కరించారు. అనంతరం దివంగుతలైన చిన్ననాటి మిత్రులు, పూర్వ ఉపాధ్యాయులకు నివాళ్లు అర్పించారు.



# నేరాలు-దారుణాలు

## ఇసుక లారీల పట్టివేత

*కోదాడ ప్రభాతవార్త:*

ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా తెలంగాణ ప్రాంతానికి ఇసుక రవాణా చేస్తున్న మూడు లారీలను రూరల్ పోలీసులు శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం శనివారం రాత్రి మండల పరిధిలోని చిమ్మిరియాల క్రాస్ రోడ్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో సదరు లారీల యజమానులు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 4 ప్రభాతవార్త*

పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని వ్యక్తిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్ఐ జి.ముత్తయ ్య తెలి పిన వివరాల ప్రకారం రెండు నెలల క్రితం బూరుగడ్డ గ్రామానికి చెందిన చింత నవీన్ బండిపై హుజూర్‌నగర్‌కు వస్తుండగా అదే సమయంలో నేరేడుచర్ల పట్టణంశివాజీనగర్‌కు చెందిన యడవెల్లి వరుణ్ నవీన్ బండిని ఢీ కొట్టగా ఈ విషయంలో అప్పుడు నవీన్ వరుణ్‌ను కొట్టడం జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని ఆదివారం మధ్యాహ్నం 2.30గం.ల సమయంలో వరుణ్ హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చి మిర్యాలగూడ రోడ్డు వైపున గల మధు బైక్ మెకానిక్ ఫోన్‌తో నవీన్‌కు ఫోన్ చేసి రమ్మనగా నవీన్ తన స్నేహితులతో అక్కడకు వెళ్లగా వెంటనే వరుణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో నవీన్‌పై దాడి చేయగా నవీన్ స్నేహితుడు గోపాలదాసు కిరణ్ విడిపించడానికి ప్రయత్నించగా అతనిపై కూడా దాడి చేసి గాయపరిచాడన్నారు. ఈ విషయంలో గోపాలదాసు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామ పరిధిలోని వంశీ రబ్బర్ పరిశ్రమ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. కారు డ్రైవర్ దొంతబోయిన నితీష్‌కుమార అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి ముందు వెళ్తున్న లారీని వెనుకవైపు నుంచి ఢీ కొట్టడంతో కారు ముందు భాగంలోని ఎడమ వైపు పూర్తిగా లారీ కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారు ముందు డ్రైవర్ పక్కనే కూర్చున్న పదిమల వీరభద్రారావు(55) తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కారు వెనుకసీట్లో ఎడమవైపు కూర్చున్న మరో వ్యక్తి గాయాలకు గురి కాగా ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు చౌటుప్పల్‌లోని మర్చ్యురీకి తరలించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు సిపిఐ మండల సమావేశం

*డిండి, ఆగస్టు 4,ప్రభాతవార్త*

మండలకేంద్రమైన డిండిలో సోమవారం సిపిఐ మండల కమిటీ సమావేశాని ్న ఈజె గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని సిపిఐ డిండి మండల కార్యదర్శి ఎస్.కనకాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, పల్లా నర్సింహారెడ్డి, నెల్లికంటి సత్యం తదితరులు హాజరుకానున్నారని, మండలంలోని అన్ని గ్రామశాఖల కార్యదర్శులు, ముఖ్యనాయకులు ఈ సమావేశానికి హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు.

# విద్య, వైద్యం ప్రభుత్వ బాధ్యత

కోదాడ (ప్రభాతవార్త):

పేదలకు నాణ్యమైన విద్య వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలంగాణ పౌర స్పందక వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.మంగ అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పౌర స్పందన వేదిక కోదాడ డివిజన్ సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో వైద్యశాలల్లో ఉన్న సమస్యలను పౌర స్పందన వేదిక సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించిందన్నారు. ప్రభుత్వ విద్య వైద్య రంగాన్ని కాపాడుకోవడమే పౌర స్పందన వేదిక లక్ష్యమన్నారు. పౌర స్పందన వేదికలో ఎవరైనా సభ్యులుగా చేరవచ్చు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలని, చదువుల్లో అంతరాలు తగ్గించాలని పౌర స్పందన వేదిక కృషి చేస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి అధ్యక్షతన పౌర స్పందన వేదిక కోదాడ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షునిగా వి.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా డి.పద్మావతి, నాగుల పాషా,




ప్రధాన కార్యదర్శిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు టీ.వీరబాబు, కోశాధికారిగా షేక్ ఖాజా మియా, కార్యదర్శులుగా చందా శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, టి.పురుషోత్తమరావు, ఏం.జనార్ధన్, ఎండి.హమీద్, జీ.వెంకటేశ్వర్ల రెడ్డితో పాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, అంకతి మల్లికార్జున్, వెంకటనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ




# అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కోదాడ (ప్రభాతవార్త):



అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయినా ఇళ్ల స్థలాలను మంజూరు చేసేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి త్వరలో ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కోదాడ ఎమ్మెల్యేగా నేను, మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని, తప్పనిసరిగా మీడియా సహకారం కావాలన్నారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కోదాడను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేలా తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుల మల్లికార్జున్, రాము, లక్ష్మణ్, గోపి, గణేష్, శ్రీకాంత్, నాగరాజు, నజీర్, వెంకట్ నారాయణ, గోపాల్, మల్లయ్య, నరేష్, సత్యరాజ్, శేఖర్, బసవయ్య, దినేష్, లక్ష్మీనారాయణ, శ్రీహరి, రామారావు, సునీల్, మహిముద్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

నడిగూడెం,ఆగష్టు04, (ప్రభాతవార్త) :

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో ఆదివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఫ్రెండ్‌షిప్‌డే బ్యాండ్‌లను కట్టుకుని గిఫ్ట్‌లను అందజేసి స్నేహితుల శుభాకాంక్షలు తెలుపు కున్నారు. స్నేహానికి కులం, మతం అడ్డుకావన్నారు. స్నేహితుల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కేక్‌లు కట్ చే చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రపంచంలో స్నేహానికి మించినది మరొకటి లేదన్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వారు మనోధైర్యాన్ని కల్పించేది స్నేహితులే నని అన్నారు. ఒకరి ఎదుగుదలకు మరొకరు సహాయపడడం స్నేహంలో ఉన్న గొప్పదనమని అన్నారు. నడిగూడెం, రత్నవరం, రామాపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం కావడంతో స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# పెరిక కులస్తులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

కోదాడ (ప్రభాతవార్త):

పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక పెరిక సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. పెరిక సంఘం గ్రామస్థాయి నుండి బలోపేతం కావాలని రాష్ట్ర నాయకత్వం పెరిక కులస్తుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రాణించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. పెరిక కులస్తులు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, కందుల కోటేశ్వరరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు,



సుంకరి అజయ్ కుమార్, పుల్లారి అచ్చయ్య, రామినేని శ్రీనివాస్, హుస్నాబాద రాజేష్, బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్దన్, తోగరు రమేష్, రామినేని సత్యనారాయణ, కీతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగానే వర్గీకరణ

నడిగూడెం,ఆగష్టు04, (ప్రభాతవార్త) :

మూడు దశాబ్దాల కాలంపాటు సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యపడిందని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాలు ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎబీసీడీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. వర్గీకరణ అమలుపై భవిష్యత్తు కార్యాచరణ చేసి ఉద్యమ ఫలాలు జాతికి అందేలా కృషి చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలు అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు. పోరాటానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.


# రేషన్‌కార్డులను మంజూరు చేయాలి

నడిగూడెం,ఆగష్టు04, (ప్రభాతవార్త) :

ఎంతో మంది అర్హులు కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసి ఎదురుచూస్తున్నందున ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు లేని కారణంగా దూరం అవుతున్నారని అన్నారు. యేండ్ల తరబడి ధరఖాస్తులు చేసి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నప్పటికి అమలు జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండు, మూడు మాసాలుగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ అమలులో జాప్యం జరుగుతుందని అన్నారు. వెంటనే ప్రక్రియను ప్రారంభించి చేసిన ధరఖాస్తులను పరిశీలించి వెంటనే రేషన్‌కార్డులను పంపిణీ చేయాలని కోరారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మునగాల (ప్రభాతవార్త):



కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునగాల మండల వ్యాప్తంగా 52 చెక్కులు అందించినట్లు చెప్పారు. పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్ల సమయంలో ఆదుకునేందుకు ప్రభుత్వం నగదు చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యా నారాయణ; తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెండ్షిప్ డే

మునగాల (ప్రభాతవార్త):

ఫ్రెండ్షిప్ డే పురస్కరించుకొని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. విద్యార్థులు బ్యాండ్లు కట్టుకున్నారు. స్నేహ సంబంధమైన మాటలతో కూడిన సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా సందేశాలను ఒకరికొకరు పంపుకున్నారు. చిన్న నాటి తీపి కబుర్లను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

# జయశంకర్ జయంతిని విజయవంతం చేయాలి

కోదాడ (ప్రభాతవార్త):



ఈనెల 6న స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో సమాజ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో సమాజ చైతన్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నికల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో సమాజ చైతన్యవంతానికి అనేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కో కన్వీనర్‌గా బంగారు నాగమణి, సభ్యులుగా ఒక్క వంతుల నరసింహారావు, డిఎన్ స్వామి, పి.గంగాధర్ రావు, వి.మట్టారెడ్డి, ఎస్.నర్సి రెడ్డి, వి.అప్పిరెడ్డి, జూలూరు వీరభద్రం, మల్లయ్యలను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, బడుగులసాయిలు,పార్తి రామ నరసయ్య, బిక్షం, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# కంపచెట్లు తొలగించి ఇబ్బందులు తొలగించాలి

నడిగూడెం,ఆగష్టు04, (ప్రభాతవార్త) :

మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా వర్షాలకు గుబురుగా కంప చెట్లు పెరిగాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. సింగిల్ రహదారులకు తోడు కంపచెట్లు గుబురుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలు కురుస్తుండడంతో కంపచెట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. రహదారులపై వెళ్ళే వాహనాలకు తలుగుతున్నాయి. మూల తిరుగుళ్ళ వద్ద ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. చాకిరాల, రామాపురం, సిరిపురం, తెల్లబెల్లి, వల్లాపురం, బృందావనపురం తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా కంప చెట్లు గుబురుగా ఉండి ఇబ్బంది కలిగిస్తున్నందున అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.




# కాంగ్రెస్ ఎస్సీ సెల్ పటిష్టత కోసం కృషి చేస్తా

**ఎస్సీ సెల్ పాత కమిటీలన్నీ రద్దు**

**కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుదు బోడ స్వామి**

*నల్గొండ అర్బన్, ఆగష్టు 04, ప్రభాతవార్త :*
కాంగ్రెస్ ఎస్సీ సెల్ పటిష్టత కోసం చిత్త శుద్ధితో పనిచేస్తానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడు బోడ స్వామి అన్నారు. నూతన ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోడ స్వామిని ఆదివారం నల్లగొండ పట్టణంలోని జడ్పీ అతిథి గృహావరణలో పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ పాత కమిటీలన్నింటిని రద్దు చేయడం జరిగిందని, త్వరలోనే పూర్తిస్థాయి జిల్లా కమిటిని, మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. తనకిచ్చిన ఎస్సీ సెల్ జిల్లా ఛైర్మన్ పదవికి పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాలలో ఎస్సీ సెల్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎస్సీ సెల్ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందే విధంగా కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీను త్వరలోనే వేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ సెల్



ఛైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఛైర్మన్ నగరి గారి ప్రీతం, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక హరిప్రసాద్, బోడ ప్రభాకర్, పెరిక అంజయ్య, ఇరుగు మధు, కురుపాటి గణేష్, పెరిక మహేష్, మేడి శ్రీను, కుడుతాల నాగరాజు, చిరుమర్తి శ్రీను, పల్లా రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# హజ్‌యాత్రికుల కోసం నల్లగొండ ట్రావెల్స్ బ్రాంచ్ ఏర్పాటు

ఆల్ అజిజ్ ట్రావెల్స్ పాయింట్ ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి.



**నల్లగొండ అర్బన్, ఆగష్టు 04, ప్రభాతవార్త :** హజ్ యాత్రికుల కోసం నల్లగొండ పట్టణంలో మదీనా మసీదు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ అజిత్ ట్రావెల్స్ పాయింట్‌ను ఆదివారం నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్ర (మక్కా) వెళ్లాడానికి నల్గొండ పట్టణంలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ముస్లింలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఒక్కసారైనా మక్కా వెళ్లి రావాలని కోరుకుంటారని తెలిపారు. అందుకు అనుగుణంగా నల్గొండ పట్టణంలో ఆల్ అజిజ్ ట్రావెల్స్ పాయింట్ ఏర్పాటు చేయడంతో ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఆల్ అజిజ్ ట్రావెల్స్ పాయింట్ ప్రోప్రయిటర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నలొనందలో ఏర్పాటు చేసిన బ్రాంచ్ ద్వారా హజ్ యాత్రికులకు తీసుకువెళ్లి మళ్లీ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ బ్రాంచ్‌లో హజ్‌కి వెళ్లే యాత్రికులకు అన్ని వివరాలను పూర్తిగా వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్ద సయ్యద్ హేహసానుద్దీన్, డాక్టర్ ఏ.ఏ. ఖాన్, టిపిసిసి డెలిగేట్స్ సయ్యద్ హుస్సేన్ ఉస్మాన్ గని, కౌన్సిలర్లు ఆమేర్, సమద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలి



*కొండమల్లేపలి, ఆగష్టు 4 ప్రభాతవార్త:*
నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండలో జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ 2016జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60రోజులలో 30టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొటి ్టముక్కల, చింతపల్లి, లక్ష ్మణాపురం, శివన్నగూడెం రిజర్వాయరు ్ల నింపి సాగునీరు అందించడం ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికి రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డీపీఆర్‌ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత ్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు నిధులు కెటాయింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రి ప్రాజెక్టు చేయడానికి కావలసిన ఎదైనా కెటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదసు ్సలో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు, ప్రజలు పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం చింతపల్లి మండల కార్యదర్శి పుడుగుండ్ల రాములు, ఎల్లయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రమావత్ వెంకట్రాం మృతి బాధాకరం

**: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**కొండమల్లేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండలం ఏపూరి తండాకు చెందిన రమావత్ వెంకట్రాం మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమె ్మల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఏపూర్ తండాలోల వెంకట్రామ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకట్రామ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు రమావత్ తులసీరామ్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం : ఎంపిడిఓ

*కట్టంగూర్,ఆగష్టు 4,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రా మ ప ం చా య తీ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్‌రావు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు,ఆసుపత్రులు వంటివి శుభ్రపర్చడం,పిచ్చి మొక్కల తొలగింపు,ఫ్రైడే డ్రైడే,వీధి కుక్కల సర్వే,మొక్కల నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమాలను మండలంలోని ఆయా గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని మాజీ ప్రజాప్రతినిధులను, వివిధ శాఖల ఉద్యోగులను సమన్వయం చేసుకోవాలని ఎంపిడిఓ జ్ఞానప్రకాశ్‌రావు సూచించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కట్టంగూర్,ఆగష్టు 4,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని చైతన్య ఉన్నతపాఠశాలకు చెందిన 1999–2000 బ్యాచ్‌నకు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమే ్మళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరకు తమ అనుభవాలను, గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులైన పొడిచేటి రాములు రమణ దంపతులను, అప్పటి ప్రిన్సిపాల్ కొంక ప్రవీన్‌కుమార్, జి.గోపాల్ దంపతులను, నామల లింగయ్య, నర్సింహారెడ్డి, రంగారెడ్డి, శ్రీపాద గోవర్ధన్‌చారి, మూడుదుడ్ల విజయ తదితరులను ఘనంగా సన్మానించారు. బద్దం గోవర్ధన్‌గౌడ్, కొల్లూరి శివ, కాటేఘర్ భాస్కర్, జెల్లా ఉషారాణి, చిత్తలూరి కవిత, తంతెనపల్లి స్వాతి, మూడుదుడ్ల నాగమణి,గంజి శ్వేత, పెద్ది హైమావతి, కె.సునీత,కడవేరు కృష్ణవేణి,పి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

# నేటి నుండి స్వచ్ఛదనం - పచ్చదనం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో నేటి నుండి శుక్రవారం వరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధి కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని కొండమల్లేపల్లి ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు సోమవారం స్థానిక నాయకులు, స్వయం సహాయ బృందాలు, యువత, వార్డు కమిటీలతో స్వయం సహాయక సంఘాలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం, ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార ్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

# ఎంజెఎఫ్ లయన్ సతీష్‌కు అప్రియేషన్ సర్టిఫికెట్

**చండూరు,4ఆగష్టు,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవ 2023-24 సంవత్సరానికిగాను అధ్యక్షుడు ఎంజెఎఫ్ లయన్ కొత్తపాటి సతీష్‌కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పాటిల్ చేతులమీదుగా అప్రియేషన్ సర్టిఫికెట్ అందజేశారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవలో కొత్తగా 10మంది సభ్యులను చేర్చినందుకు గాను చాంపియన్ క్లబ్ సిల్వర్ అవార్డు,మైల్ స్టోన్ అవార్డుతో పాటు ఈ సంవత్సరం చండూరు సేవకు గాను రిజియాన్ మీట్ సర్వీస్ అవార్డు,ఎన్‌సిఐఎఫ్ సపోర్టు మెమొంటో,ఎన్విరాల్‌మెంట్ మెమెంటో మెడికల్ హెల్త్ క్యాంప్,రిజియన్ థర్డ్ టెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందజేశారు. చండూరుకు ఇన్ని అవార్డులు రావడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు గంజి యాదగిరి,లయన్ కోడి శ్రీనివాసులు, లయన్ సంగు జానయ్య, లయన్ నెల్లూరి శ్రీనివాసులు,లయన్ నలవకుమార్,లయన్ సామ రఘుమారెడ్డి, లయన్ శంకర్‌రెడ్డి మందడి,లయన్ గుంటి వెంకటేశం, లయన్ సభ్యులులతో పాటు మాజి ఎంపిపి తోకల వెంకన్న,గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనకు సేవ చేసే భాగ్యాన్ని లయన్స్‌క్లబ్ ఇచ్చిందని,వారి సహకారంతో కార్యక్రమాలు చేయడం జరిగిందని,అందరి ఆధరాభిమానాలతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తానని అన్నారు.



లయన్ తీగల మోహన్‌రావు మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని చండూరు సేవ అధ్యక్షుడు సతీష్‌కు వెయ్యి అమెరికన్ డాలర్లు ఇవ్వడం గర్వంగా ఉందన్నారు.ఇందులో ప్రతి రూపాయి పేదవానికి చెందేలా లయన్స్ క్లబ్ ప్లాన్ చేస్తుందని,పలు సేవా కార్యక్రమాలు చేయడం పట్ల సంతీష్‌ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫాస్టు గవర్నర్ సిహెచ్ శివప్రసాద్, ఆర్‌సి రవీంద్ర బాచుపల్లి,శ్రీశైలం పున్న,జిఎల్‌టి కోఆర్డినేటర్ లయన్ కోడె సతీష్,లయన్ చెరుపల్లి నర్సింహ,చండూరు సేవా లయన్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలపై బ్యాంకు మేనేజర్ల కొర్రీలను ఉపసంహరించుకోవాలి

**మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:** రైతు రుణమాఫీలపై బ్యాంకు మేనేజర్లు కొర్రీలను పెట్టవద్దని సిపిఐ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అన్నారు.ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ సంతోషకరమని,కాగా రేషన్ కార్డులతో నిమిత్తం లేకుండా ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న తరుణంలో మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామ పరిధిలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాత్రం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ వర్తింపజేయకుండా ,తిరిగి వారికి రుణం ఇచ్చే సందర్భంలో మహిళా



రైతులను బ్యాంకు మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని, మహిళలు డ్వాక్రా గ్రూప్‌లో రుణాలు పొందారని,వాటిని చెల్లిస్తేనే పంట రుణం అందేలా చూస్తామని అంటున్నారని అన్నారు.రైతులకు ఇతర రుణాలతో సంబంధం లేకుండా బ్యాంకులు రుణాలు అందించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని,ప్రభుత్వం చేసిన రుణమాఫీని సక్రమంగా అమలు జరపాలని కోరారు.రైతులకు సహకరించని పక్షంలో అఖిల భారత యుజన సమాఖ్య ఆధ్వర్యంలో శివన్నగూడెం బ్రాంచ్ ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**చండూరు/గట్టుప్పల,4ఆగష్టు,ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి చేనేత జిల్లా కన్వీనర్ వర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబిసి మోర్చా మాజీ అధ్యక్షులు అలె బాస్కర్‌రాజు,చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ మచ్చా సుదాకర్‌రావు,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్, చేనేత మాజీ రాష్ట్ర కో కన్వీనర్ మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులను,ఆదుకోవాలని,కష్టకాలంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని,రుణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా కార్మికులకు అందుతున్న ప్రస్తుతపథకాలను కొనసాగించాలని ,చేనేత ఉత్పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, త్రిఫ్ట్ ఫండ్‌ను విడుదల చేయాలని,చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, చేనేత సెల్ మాజీ కన్వీనర్ ఎన్నం శివకుమార్, జిల్లా పదాధికారులు, వివిద మోర్చా నాయకులు,మండల అధ్యక్షులు జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు మోర్చా నాయకులు,కార్యకర్తలు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పానగంటి మహేష్‌గౌడ్

**నాంపల్లి,4ఆగష్టు,ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ఆదివారం బిజెవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాంపల్లి మండలంలోని పలు సమస్యలపై చర్చించడం జరిగిందని, ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# హస్తం గూటికి బీఆర్ఎస్ జెడ్పి కో ఆప్షన్

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అశోక్

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 04, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో చేరికల పర్వకం కొనసాగుతుంది. స్థానిక జె డ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం కారు దిగి హస్తం గూటికి ఆదివారం చేరారు. బీఆర్‌పార్టీలో కీలకనేతగా వ్యవహరించిన ఆమె కాంగ్రెస్ చేయి అందుకోవడంతో ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలినట్లయింది. మేడారంలో ఆదివారం జరిగిన సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ వలియాబీ సలీంకు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు మంత్రి సీతక్కతో ములుగు జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా సేవే కర్తవ్యంగా ఆమె భావించి ప్రజలకు మరింత సేవలు చేసేందుకు అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని భావించి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అయూబ్‌ఖాన్, జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు చిట మట రఘు, క న్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా, భానోత్ రవిచందర్, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.




# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణి

**మర్రిగూడ,4ఆగష్టు,ప్రభాతవార్త:**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాసు శ్రీనివాస్ సమక్షంలో ఆదివారం ఆయా గ్రామాల లబ్ది దారులకు అందజేశారు.సరంపేట నక్క స్వాతికి 60వేలు,జంగిలి సైదులు 29వేల 500,దోస ప్రియాంకకు 23వేలు,నక్క రమేష్‌కు 27వేలు,రమావత్ ప్రసాద్‌కు 13వేలు,దాసరి పద్మకు 21వేలు,దామెర జంగయ్యకు 43,500,కొట్టాల గ్రామానికి చెందిన కక్కునూరి అనితకు 22వేలు,బుర్ర సాలమ్మకు 17,500,ఇందుర్తి గ్రామం రామదాసు పల్లవి 60వేలు, ఊరిపక్క ముత్యాలుకు 37,500,మందడి అనిత 23,500 మంజూరు కాగా వారికి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య, నడికొండ లింగారెడ్డి,గంట యాదయ్య,గంట మల్లేష్, కక్కునూరి గణేష్, గంట ముత్మాలు,జంగిలి రవి పదం రవి,మందడి ప్రభాకర్, ఏర్పుల శ్రీశైలం,వెంకట్‌రెడ్డి, లింగయ్య,గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువైద్యం అందించే వాహనాలను పెంచాలి

....కాసాల

**చండూరు రూరల్,4ఆగష్టు,ప్రభాతవార్త:** తెలంణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 1962 నెంబర్ గల పశువైద్య వాహనాలు 119 మాత్రమే ఉన్నాయని, దీంతో పశువులకు పూర్తి స్థాయిలో పశు వైద్యం అందదంలేదని బిజెపి కిసాన్‌మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామంలో ఆదివారం ఆయన రైతులతో కలిసి మీడియాతో మాట్లాతూ పశువులకు పశువైద్యం అందించే 1962 వాహనాలను మండలానికి ఒకటి చొప్పున పెంచి పశువులకు పూర్తి స్థాయిలో వైద్య సదుపాయాన్ని కల్పించాలని ఆయన కోరారు.



# ములుగు బాల సదనంలో జెన్ జాగృతి అభియాన్ కార్యక్రమం

**ములుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బాల సదనం లో ఆదివారం జన్ జాగృతి అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూపరిండెంట్ సుమతి మాట్లాడుతూ బాల సదనం లో ఉన్నటువంటి పిల్లలకు అవయవ దాన ఆవశ్యకతని వివరించారు. భవిష్యత్తులో అవయవాలు దొరకడం చాలా ఇబ్బందిగా ఉంటుందని, రక్త దానం తర్వాత అవయవ దానం చేయడం ముఖ్యమని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయడం ద్వారా మన మరణానంతరం మనం చేసే అవయవ దానం ద్వారా ప్రపంచాన్ని మరల చూసే అవకాశం ఉంటుందని నేను కూడా దానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజని, బాలసదనం కౌన్సిలర్ రాణి, సిహెచ్‌ఎల్ కేసు వర్కర్ నాగమణి మరియు హోమ్ మదర్ సౌజన్య, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, చార్టులు అందజేత

**చిట్యాల రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు ఆదివారం వివిధ అంశాలకు సంబంధించిన చార్టులతో పాటు రాత పుస్తకాలు, పెన్నులను ఆయన అందజేసి మాట్లాడారు. విద్యార్థులు మర్చిపోయిన కీలక పదాలను, అక్షరాలను గుర్తు తెచ్చుకునేందుకు ఇలాంటి బోధనోపకరణ చార్టులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదవటం అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదివి, ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రేమ్‌కుమార్, రూపని నాగరాజు, రాజు, ప్రవీణ్ కళ్యాణ్, సంతోష్, సంధ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎఈఈగా ఉద్యోగం పొందిన గంజి అజయ్‌కుమార్

### నిరుపేద చేనేత కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

**నార్కట్‌పల్లి,ఆగస్టు4,ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి మండలం లోని ఎ.పి. లింగోటం గ్రామానికి చెందిన గంజి రాధయాదగిరిల కుమారుడు గంజి అజయ్‌కుమార్ నిన్న విడుదలైన టిఎస్‌పిఎస్ ఫలితాల్లో 63వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగానికి ఎంపి కయ్యారు. ఈమేరకు శనివారం అజయ్‌కుమార్‌కు ఆర్ అండ్ బి(రోడ్ల భవనాలశాఖ) డిపార్ట్‌మెంట్‌ను కేటాయించారు. నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గంజి అజయ్‌కుమార్ చిన్ననాటి నుంచి చదువులో మంచిగా కష్టపడి చదివేవాడు. ప్రాథమిక విద్య నార్కట్‌పల్లి మండలంలో, ఇంటర్మీడియట్ సర్వేల్ గురుకుల కళాశాలలో, ఇంజనీరింగ్ విద్యను ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తిచేశాడు. కాగా గంజి అజయ్‌కుమార్ తల్లిదండ్రులైన యాదగిరి చేనేత వృత్తిని చేస్తుండగా, తల్లి రాధ టైలరింగ్ పనిచేస్తూ తమ కుమారున్ని ఎంతో కష్టపడి చదివించారు.తమ కుమారుడు ఎఈఈగా ఉద్యోగం సంపాదించడంపై తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్‌ను కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, చేనేత సంఘం యువ నాయకులు గోశిక అంజన్‌కుమార్, మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణగౌడ్‌లతో పాటు పలువురు కుటుంబసభ్యులు,బంధుమిత్రులు అభినందించారు.

## రైతు వేదికలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

**కేతేపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త:**

కేతేపల్లి గ్రామపంచాయతీలో రైతు వేదికలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమమును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9వ తేది వరకు గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని నిర్ధారిస్తూ ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినందున, గ్రామాన్ని శుభ్రపరిచే కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహించాలని మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ఇట్టి కార్యక్రమాన్ని నిరంతర ప్రతిపాదికన కొనసాగించబడునని తెలియజేస్తూ షెడ్యూలును తయారుచేసి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా చూడాలని, గ్రామంలోని స్థానిక నాయకులు, మాజీ ఎంపిపి, మాజీ జెడ్పీటిసి మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు మెంబర్లు, సింగిల్ విండో చైర్మన్లు, సమభావన సంఘం సభ్యులు, యువత, యువజన సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయము చేయవలసిందిగా ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జనగామ కలెక్టర్, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5నుంచి 9వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయం గమనించి వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చే ందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుమలలో ఫతేషాపూర్ భజన బృందం

### - ప్రధాన అర్చకుల ప్రశంసలు

**రఘునాథపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని ఫతేషాపూర్ శ్రీ అభయాంజనేయస్వామి ఆధ్యాత్మిక భజన బృందం తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. బృందం అధ్యక్షుడుహింగె మైసారావు ఆధ్వర్యంలో తిరుమలలో రెండురోజులపాటు ఆధ్యాత్మిక భజనలు చేసి ఆలయ ప్రధాన అర్చకులచే ప్రశంసలు పొందారు. ఈసందర్భంగా మైసారావు మాట్లాడుతూ తిరుమల ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు హరినామ సంకీర్తనలో తాము పాల్గొన్నామన్నారు. ఆదివారం హరిరామ సంకీర్తనలు ముగిసాక తిరుగు ప్రయాణమయ్యారు. ఆధ్యాత్మిక కళలను తెలుగు రాష్ట్రాలుప్రోత్సహించాలని కోరారు. ఆధ్యాత్మిక బృందం సభ్యులు పేర్వారం సుధాకర్, పేర్వారం రవీందర్,దుడుక యాదగిరి, గాజులపాటి నానాజీ, హింగె అరుణ, పేర్వారం ఊర్మిళాదేవి, ఇందిర పాల్గొన్నారు.

## తపాలసేవలను వినియోగించుకోవాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



బచ్చన్నపేట సబ్ పోస్టాఫీస్ పరిధిలో ఉన్న చిననరామన్‌చర్ల గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జనగామ వెస్ట్ సబ్‌డివిజన్ ఏఎస్‌పీ ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించారు. రూ.550లకే 10లక్షల ప్రమాద బీమా, రూ.750లకు 15లక్షల ప్రమాద బీమా, 18సంవత్సరాల నుంచి 65సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బానుచందర్, ఎస్‌పీఎం బచ్చన్నపేట భాస్కర్, ఎంటలు మల్లారెడ్డి, భిక్షపతి, బ్రాంచ్‌పోస్ట్‌మాస్టర్లు మానస, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగయ్య, నవీన్, వీరన్న, మోషి, సుమ, కావ్యశ్రీ, రవి తపాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ అధైర్యపడవద్దు

**పాలకుర్తి, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో సాగవుతున్నటువంటి పత్తి, వరిపంటల సాగు విస్తీర్ణానికి సరిపడా యూరియా మండలంలోగల ఎరువుల దుకాణాలలో ఉన్నదని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 140టన్నుల యూరియా, ఎరువుల డీలర్లు, ఆగ్రోస్‌ల వద్ద 200టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, రైతులు ఎవరూకూడా అధైర్యపడవద్దని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దేవరుప్పుల, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికిచెందిన పురోహితుడు మూటకోడూరు శ్రీనివాస్‌శర్మ శనివారం ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పురుషోత్తం, మండల బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, నాయకులు తోటకూరి పాండుకృష్ణ, పాక్స్ డైరెక్టర్ ఆకవరం రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహారెడ్డి, సైదుల్‌రెడినడ, మండల కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

**చిల్పూరు, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**



చిల్పూరు మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి శుభాష్, జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ నష్కల్ నుంచి ఉప్పులగల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని, చిన్నపెండ్యాల బస్టాండ్ దగ్గర కాలినడకన వంతెన నిర్మాణం చేయాలని, అలాగే మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్‌కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ గ్రామంలో కుక్కలు,కోతల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతీ గ్రామంలో మద్యంషాపులు పాఠశాలలకు, గ్రామానికి దూరంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు, మురికి నీరు లేకుండా పరిశుభ్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో నీటిసమస్య లేకుండా చూడాలని, విద్యుత్ తీగలకు చెట్లకొమ్మలు తగలకుండా అధికారులు తగినచర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బీజేపీ ప్రతీ కార్యకర్త గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవెళ్లడమే కాకుండా బీజేపీ అమలుచేసే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలమధ్యకు తీసుకెళ్లి వివరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. సమావేశంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్, జిల్లా నాయకులు గుగులోతు మధు, పెద్దాల దిలీప్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రావణ్‌యాదవ్, కోశాధికారి కాదుగాయ రమేష్, మండల నాయకులు కొర్నెల్, కట్ల అనిల్‌కుమార్ ముదిరాజ్, దోరం శ్రీనివాస్, అశోక్, రాజేశ్వర్‌రెడ్డి, వేణు, రాజు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షూటింగ్‌బాల్ మండల అధ్యక్షులుగా పోలాపెల్లి రంజిత్‌రెడ్డి

**చిల్పూరు, ఆగస్టు 4 (ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని సాయివైష్ణవి ఒకేషనల్ కళాశాలలో జరిగిన జనగామ జిల్లా షూటింగ్ బాల్ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా చైర్మన్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పోలాపెల్లి రంజిత్‌రెడ్డిని షూటింగ్‌బాల్ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఊరడి సతీష్, ఉపాధ్యక్షులుగా అన్నెపుకుమార్, ప్రధాన కార్యదర్శిగా గోనెల అజయ్, ప్రధాన కార్యదర్శిగా బోగి రమేష్, కోసెక్రటరీగా ఉద్దెమారి హరీష్, ఇసి గా బండారి రాజేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కనకం రణదీప్, కందకొల్ల ఉదయ్‌కిరణ్, ఉద్దెమారి రాజు, కొట్టె శ్రీధర్ పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం, పచ్చదనం

*మొదటి పేజీ తరువాయి*

ఇది వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు పెంచి సంరక్షించుకుంటేనే భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. పరిసరాలను పట్టించుకోకుంటే అనారోగ్యం బారినపడే ప్రమాదముంది. ఏటా వానాకాలంలో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులతో ఎంతోమంది మృత్యు వాత పడుతున్నారు. దీనికి తోడు పచ్చదనం కరువై భూతాపం పెరిగి పోతుంది. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ప్రస్తుతం వనమహోత్సవం కార్యక్రమం కొనసాగుతుండగా, చైతన్యం తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. అయితే గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 9వరకు అన్ని గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛధనం....పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకోసం మండల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చిట్యాల మండలంలో 18 గ్రామపంచాయతీలు, ఒక పురపాలిక సంఘం ఉంది. ఇప్పటి వరకు పంచాయతీలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, మురుగునీటి కాలువ నిర్వహణ అధ్వానంగా ఉంది. వర్షాకాలం కూడా కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవలం 10రోజులు హడావుడి చేసి మధ్యలోనే వదిలేశారు. దీంతో పలు గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది.

**5వ తేదిన (మొదటిరోజు)** గ్రామాలు పట్టణాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యే అధికారులు, హెచ్ఎం, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గోపాలమిత్ర, విద్యుత్‌లైన్‌మెన్, సిబ్బంది, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువతతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలి.– రోడ్లకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలి – మురుగు కాలువలు శుభ్రం చేయించాలి.– మట్టిరోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చాలి – నీళ్ళు ఆగిన స్థలంలో మొరం పోయించాలి.

**6వ తేది (రెండో రోజు)**– గ్రామంలోని అన్ని నీటి ట్యాంకులను శుభ్రం చేయించవలెను. విధిగా క్లోరినేషన్ చేసేలా చూడాలి.– లీకేజీలను అరికట్టవలెను.– ప్రతి వెయ్యి జనాభాకు 10 సోక్‌పిట్స్ ఒక కమ్యూనిటీ సోక్‌పిట్ తవ్వించవలెను.– ప్రతి రెండువేల జనాభాకు 20సోక్‌పిట్స్ రెండు కమ్యూనిటీ సోక్‌పిట్స్ తవ్వించవలెను.– ప్రతి మూడు వేల జనాభావకు 30సోక్‌పిట్స్ రెండు కమ్యూనిటీ సోక్‌పిట్స్ తవ్వించవలెను. 7వ తేదిన (మూడో రోజు) – శుక్రవారం డ్రైడే నిర్వహించవలెను.– నిల్వ ఉన్న నీటిని తొలగించాలి– అన్ని ఇండ్లలో, ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో చెత్త చెదారములను తొలగించాలి.– అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్లతో సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించవలెను. – సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పించవలెను. ఈనెల 10వ తేది తర్వాత ఎవరైనా సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉపయోగిస్తే పదివేల రూపాయలు జరిమానా విధించబడునని ప్రజలకు తెలియజేయవలెను. – ఆశా వర్కర్లతో అంగన్వాడీ టీచర్లతో పాఠశాలలో సమావేశము ఏర్పరిచి డెంగ్యూ మరియు మలేరియా వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలి.– గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించాలి. విష జ్వరాలు నమోదైతే తగిన చర్యలు తీసుకోవాలి

**8వ తేదిన (నాలుగో రోజు)**– పచ్చదనం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్యాజువలిటీ రీప్లేస్మెంట్ చేయించాలి– ప్రతి మొక్క చుట్టూ కలుపు మొక్కలు పిచ్చిమొక్కలు, పెరిగిన కొమ్మలు తొలగించి పాదులు చేయించాలి– పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలలో, క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్, ప్రభుత్వ కార్యాలయములలో మొక్కలు నాటించవలెను. – అవెన్యూ ప్లాంటేషన్ ఎనిమిది ఫీట్ల కన్నా ఎక్కువ ఎత్తున మొక్కలను నాటవలెను. **9వ తేదిన ( ఐదో రోజు)**– దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలి– కుక్కలను పశు సంవర్ధక శాఖ వారి సహాయంతో గుర్తించి ఇంతవరకు గాయపరిచిన వారి సంఖ్య తీయవలెను.– వీధి కుక్కల సంఖ్య పెరగకుండా సంతాన నియంత్రణ చేయించవలెను.– పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్స్ శుభ్రపర్చవలెను.

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్‌గా నూనె సుదర్శన్

*నిడమనూరు, అగస్టు 04, ప్రభాతవార్త:*




ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్‌గా నూనె సుందర్శన్ ఎంపిక య్యారు. మాస్టర్ మోటివేటర్, సైకాలజిస్ట్, లైఫ్‌కోచ్ శ్రీ గంగ నాగేశ్వర రావు స్థాపించిన ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ విద్యార్థులకు, యువతకు అగస్టు 1, 2, 3 తేదిల్లో ఉచిత మోటివేషన్ తరగతులు, హరిహర కళాభవన్– హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో రామకృష్ణ మఠంస్వామిజీ బోధమయా నందస్వామిజీ, సినీ నటుడు, డాక్టర్ మురళీ మోహన్ చేతుల మీదుగా ఇంపాక్ట్ పౌండేషన్‌ను ఇంపాక్ట్‌క్లబ్ ఇంటర్నేషనల్‌గా ప్రమోట్ చేయడం జరిగింది. సినీ నటులు అంతేగా అంతేగా ఫేమ్ కేవీ ప్రదీప్ గంపా నాగేశ్వరరావు మెడలో కాలర్ వేసి, నియా మక పత్రం అందజేసి (నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, అదిలా బాద్, ఉమ్మడి జిల్లాలకు) ప్రెసిడెంట్‌గా నూనె సుదర్శన్‌ను నియ మించారు. ఈ సందర్భంగా రీజినల్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ మాట్లా డుతూ శ్రీ గంపా నాగేశ్వరరావు అధ్వర్యంలో ఇంపాక్ట్ పౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, యువతకు 27 సంవత్సరాలుగా ఎంతో జ్ఞానాన్ని అంది స్తుందన్నారు. దాదాపు 30 ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత ప్రేరణ తరగతులు నిర్వహించామన్నారు. ఇక ముందు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మోటివేట్ చేస్తూ గైడ్ చేస్తూ వాళ్లను ఉన్నత లక్ష్యాల వైపు పరిగెత్తే విధంగా ప్రేరణ కలిగిస్తామన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ పాఠశాలల కోసం తపన పడే గంప నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడ వడం ఎంతో అనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ పట్టాభి రామ్, ఐఔఏఎస్ బాలలత, రామ్ జలదుర్గం లాంటి గొప్ప వక్తలు మాట్లాడడం జరిగింది.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త*

ఆపదలో ఉన్న వారికి తానున్నాననే ధైర్యమివ్వడమే కాకుండా అండగా నిలస్తున్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి మరోసారి తన ఉదారతను చాటుకుని దానిని నిజం చేశారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి, అలాగే తల్లిదండ్రులు చనిపోయి అనాధగా మిగిలి పోయి చదువుకోవడం ఇబ్బందిగా మారిన 10వ తరగతి అమ్మాయికి అన్నీ తానై చూసుకుంటానని భరోసా ఇచ్చి అండగా నిలబడ్డారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లాలో వివిధ కార్య క్రమాలలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఆయన తన క్యాంపు కార్యాలయం సమీ పంలో ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజాదర్బార్



నిర్వహించి ప్రజల కష్టాలను తెలుసుకొని వాటిని తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా నల్గొండకు వచ్చిన ప్రతిసారి వేల సంఖ్యలో ప్రజలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వారి కష్టాల వినతి పత్రాలను సమర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే శని ఆదివారాలు రెండు రోజుల జిల్లా పర్యటనలో ఉన్న ఆయనకు క్యాంపు కార్యాలయంలో వేలాదిమంది ప్రజలు వారి విజ్ఞప్తులను సమర్పించారు. ఆదివారం ప్రజా పిర్యాదుల స్వీకరణ సందర్భంగా నల్లగొండ జిల్లా దుప్పలపల్లికి చెందిన స్వాతి అనే యువతి తాను గుంజె జబ్బుతో బాధపడుతున్నానని, తనకు సహాయం చేయాలని కోరగా తక్షణమే మంత్రి స్పందించి స్వాతి గుండె జబ్బును నయం చేసేందుకు ఆస్పత్రి ఖర్చులన్ని తానే భరిస్తానని తెలిపారు. అలాగే 10వ తరగతి చదివే సంతోషి రూపా అనే విద్యార్థిని తల్లిదండ్రులు చనిపోయి అనాదగా మిగిలిపోగా పై చదువులు సైతం చదువలేనని మంత్రికి మొరపెట్టుకోగా సంతోషి రూప పదవతరగతి చదివేందుకు అయ్యే ఖర్చులన్నీ తానే భరిస్తానని, అలాగే ఆమె బాధ్యతలన్ని తానే చూసుకుంటానని, సంతోష్ రూపను దత్తత తీసుకోవడమే కాకుండా అన్ని ఖర్చులు తానే భరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సంతోషి రూపా, స్వాతిలు మాట్లాడుతూ నేను



పదవ తరగతి చదువుతున్నాను. చిన్నప్పుడే మా అమ్మ నాన్న చనిపోయారు చదువుకునేందుకు ఇబ్బందిగా ఉండడంతో ఈ రోజు నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి సమస్యను వివరించాను. ఇందుకు మంత్రి తన పరిస్థితికి చలించిపోయి పదవ తరగతి చదవేందుకు అవసరమైన డబ్బులు అన్ని తానే ఇస్తానని, తన బాధ్యతని చూసుకుంటానని అంతేకాక తనను దత్తత తీసుకొని సొంత కూతురిలా చూసుకుంటానని చెప్పారు. ఇందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు సంతోషి రూప. నాకు గుండె జబ్బు సమస్య ఉంది హాస్పిటల్‌కి వెళ్లి చూయించుకునే ఆర్థికస్తోమత లేదు. ఈ విషయాన్ని నేను ప్రజాదర్బాల్ మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లాను. నా సమస్యను విన్న మంత్రిగారు హాస్పిటల్ ఖర్చు మొత్తం తనే చూసుకుంటానని హామీ ఇచ్చారు. నేను మంత్రి గారికి ఎల్లప్పుడు రుణపడి ఉంటాను స్వాతి, దుప్పలపల్లి గ్రామం, నల్గొండ జిల్లా వీరితో పాటు, దేశ రాజధాని ఢిల్లీలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్‌కు చెందిన సరిత ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ కార్పోరేషన్‌లో ఉద్యోగ బదిలీ కోసం మంత్రిని ఆశ్రయించగా తక్షణమే ఆయన ట్రాన్స్‌పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి సరితకు తెలంగాణలో ఏదో ఒక ప్రాంతంలో ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇలా అనేక మంది వివిధ రకాల సమస్యలతో మంత్రికి వినతి పత్రాలు సమర్పించగా సాధ్యమైనంతవరకు వాటన్నింటీనీ ఆయన ఓపికగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడమే కాకుండా, తక్షణమే జిల్లా కలెక్టర్, ఎస్పి, ఆర్డీవోలు, సంబంధిత అధికారులు, తహసీల్దార్లతో ఫోన్ ద్వారా సంప్రదిస్తూ సమస్యను పరిష్కరిస్తున్నారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుండటం పట్ల జిల్లా ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌ల్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# యాదాద్రి దేవస్థానం ఎలక్ట్రికల్ ఈఈ రామారావుపై సస్పెన్షన్ వేటు

*మొదటి పేజీ తరువాయి*



రావు సస్పెన్షన్ వేటు వేశారు. ఆలయ పునర్నిర్మానం తర్వాత ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న కారణాల ఆలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పించడంతో ఇప్పటివరకు సురక్ష కాంట్రాక్టు పేరుతో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరుతో ఆలయంలో సుమారు 200 నుంచి 300 ఔట్సోర్సింగ్ పోస్టులు భర్తీ చేస్తుండగా, అదే ఆలయంలో ఎలక్ట్రిక్రల్ ఈఈ రామారావు ఆలయ అధికారులకు తెలవకుండా కొంతమంది నిరుద్యోగులను ఆలయ అవుట్సోర్సింగ్ విధుల్లో తప్పు దోవలో ఉద్యోగాల్లో చేర్పించారని విచారణలో తేలడంతో స్పందించిన యాదాద్రి ఆలయ కార్య నిర్వహణ అధికారి భాస్కరరావు ఈఈ రామారావుపై సస్పెన్షన్ వేటు వేస్తూ విధుల నుండి సస్పెండ్ చేస్తూ నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు ఇంచార్జ ఈఈగా దయాకర్ రెడ్డిని ఆలయ ఈవో నియమించారు.

**-అవినీతి అధికారులు, సిబ్బందిల్లో మొదలైన గుబులు**

యాదాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి బాధ్యతలు చేపట్టిన భాస్కరరావు నాటి నుంచి నేటి వరకు భక్తులకు సౌకర్యాలు కల్పించడంలోను, అవినీతి సిబ్బందిపై, అధికారులపై కొరడా జులిపిస్తూ భక్తుల ప్రశంసలను పొందుతున్నారు. కొందరు అవినీతి అధికారులు, సిబ్బంది కొందరు రాజకీయ నాయకులతో సైతం కుమ్మక్కై ప్రలోభాలకు గురి చేసినా దేవస్థాన అభివృద్ధే ధ్యేయంగా తలొగ్గకుండా తన విధులను చేసుకుంటూ పోతున్నారు. దీంతో ఎన్నో యేండ్లుగా యాదగిరిగుట్ట దేవస్థానంలో తిష్ట వేసి కూర్చున్న అవినీతి సిబ్బంది ఎక్కడ తమ అవకతవకలు బయటకు వస్తాయన్న భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఇదిలా ఉండగా మరికొందరూ భక్తులు జరుగుతున్న అవకతకలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి నిష్పక్షపాతంగా చర్యలు తీసుకుంటే దేవస్థాన ప్రతిష్ట మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఏది ఏమైనా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు పనితీరు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# సేవా కార్యక్రమాలు చేయడానికి పదవితో పనిలేదు

*బీబీనగర్ ప్రభాతవార్త:*

మనం ఎంత సేవ చేసాం అననది కాదు.. ఎంత మందికి మన సేవలు ఉపయోగపడుతున్నాయి అన్నది ముఖ్యం అని పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ మోహినోద్దిన్ పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు చేయడానికి పదవితో పనిలేదని భావించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదల కుటుంబాలకు తమవంతు సహాయం చేయాలని భావించి సేవాదళ్ సంస్థను ఏర్పాటు చేసినట్ల తెలిపారు. బీబీనగర్‌కు చెందిన గోళి పింగల్‌రెడ్డి ఇరవై ఐదేళ్ల కిందట ఎలాంటి వ్యాపారం లేకున్నా నెలవారి వేతనంతో పనిచేస్తూ స్నేహితులతో కలిసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చాలా మందిని ఆదుకున్నాడు. ఆయన స్ఫూర్తితోనే మేము సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.



# నిండు వర్షాకాలంలో నిండని రిజర్వాయర్

మొదటి పేజీ తరువాయి

దిశ మాత్రం ఏ మాత్రం మారడం లేదు. గోదావరి నది జలాల నుంచి ఈ రిజర్వాయర్‌లోకి సాగునీటి వనరుల వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికి అధికారుల అలసత్వంతో యేండ్లు గడుస్తున్నా రిజర్వాయర్‌లోకి వచ్చే ప్రధాన కాలువనే నిధుల లేమితో అసంపూర్తిగా పనులు జరిగాయి. వచ్చిన నీరు వచ్చినట్లు వృధాగా పోతుందే తప్ప ఈ ప్రాంతం వ్యవసాయ రైతాంగానికి ఏ మాత్రం ప్రయోజనం చేకూరడం లేదు. కోట్లు కరిగిపోతున్నా అధికారుల పర్యవేక్షణ లోపభూయిష్టంగా మారిందనే ఆరోపణలే బలంగా వినిపిస్తున్నాయి. గత 15 యేండ్ల కింద రిజర్వాయర్ నిర్మాణానికి పురుడు పోసుకున్నప్పటికి, ఈ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం 286 కోట్లు



కేటాయించింది. సదరు పనులు సైతం మార్చి 31, 2024లోపు పూర్తి చేయాల్సి ఉంది. చేసిన పనులకే బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు చేతులెత్తేశారు. ఇదిలా ఉండగా .. సదరు గుత్తేదారులు సైతం బకాయి బిల్లుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా .. నిండు వర్షాకాలంలో నీటితో కళకళలాడాల్సిన రిజర్వాయర్ నేడు సాగునీరు లేక వెలవెలపోతున్నా ఈ రిజర్వాయర్ వైపు సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం సకాలంలో పూర్తి జరిగితే గుండాల మండలంలోని మరిపడగ, మాసానుపల్లి, నూనెగూడెం, గుండాల, వస్తాకొండూరు, బండకొత్తపల్లి, పెద్దపడిశాల, అంబాల, రామారం, సుద్దాల, వెల్మజాల, అనంతారం, కొమ్మాయిపల్లి తదితర గ్రామాల్లోని గొలుసుకట్టు చెరువులు నిండి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీరు పుష్కలంగా లభించే అవకాశం ఉంది. ఇక్కడి వ్యవసాయ రైతాంగానికి నీటి వనరులకు కేంద్ర బిందువు అయిన ఏకైక రిజర్వాయర్‌నే నవాబుపేట రిజర్వాయర్. ఈ రిజర్వాయర్ నిర్మాణం సకాలంలో పూర్తి అయితే 0.442 టీఎంసీల నీటి





నిల్వ ఉండడంతో పాటు 54,400ల ఎకరాల ఆయకట్టు వినియోగంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రిజర్వాయర్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోతుండడంతో నేటికి కాల్వ నిర్మాణాల్లో భూములు కోల్పోయే రైతులకు పరిహారం అందాల్సి ఉంది. యేండ్లు గడుస్తున్నా .. నేతలు మారుతున్నా .. ఈ రిజర్వాయర్ నిర్మాణం రూపురేఖలు మాత్రం ఏ మాత్రం మారేటట్టు లేదు. రిజర్వాయర్‌లో చుక్క నీరు లేకపోవడంతో నిండు వర్షాకాలంలో గుండాల మండలంలోని చెరువులు, కుంటలు నేడు నీరు లేక వెలవెలపోతున్నాయి. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తినే ఉండడంతో ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం రాష్ట్ర బడ్జెట్‌లో పెద్ద పీట లభిస్తుందని, గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు గోదావరి నది



జలాలు ఈ రిజర్వాయర్‌లోకి వచ్చే ప్రధాన కాలువల మరమ్మత్తులతో ఆయకట్టు కింద అసంపూర్తిగా ఆగిపోయిన కాలువల నిర్మాణాలకు ఎంత బడ్జెట్ అవసరం ఉంటుందో స్పష్టమైన నివేదికలు పంపిస్తే నిధులు మంజూరు ఏసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేస్తే ఆలేరు నియోజకవర్గంలోని గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలతో పాటు మోత్కూరు, లింగాల ఘనపురం, దేవరప్పుల మండలాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయారు. దీంతో ఇరిగేషన్ శాఖలో కొంత కదలిక కనపడినప్పటికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెర వేరేందుకు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-వన మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో చేపట్టిన నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి వెళ్లే రహదారి వద్ద గల వైష్ణవిఫుడ్‌ప్రొడక్స్ అధ్వర్యంలో250 మొక్కలు నాటి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వన మహోత్సవాన్ని ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రారంభించారు. రైస్‌మిల్లర్లు 25వేల మొక్కలు నాటేందుకు అంగీకరించిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో మామిడి, ఊసిరి, నేరడు తదితర పండ్ల మొక్కలతో పాటు కాలుష్యం నియంత్రించే మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కర్నాటి ప్రభాకర్, కర్నాటి లక్ష్మినారాయణ, రేపాల మధుసూదన్, చిల్లంచర్ల శ్రీనివాస్, గుడపాటి నవీన్, లింగయ్య, ముక్కపాటి వెంకటేశ్వ ర్‌రావు, బిఎం నాయకుడు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 4 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనా భాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రారంభ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్ర మానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ఆదివ వారం ఆయన ఆర్డివోలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, పంచా యతీ రాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుండి 9 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు మున్సిపాలిటీలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించేందుకు ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ పరిశుభ్రతలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయాలని, మురికి కాలువలలో పూడిక తీయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, గుబురుగా పెరిగిన మొక్కలను కత్తిరించి అందంగా తీర్చిదిద్దడం కొత్త మొక్కలను నాటే కార్యక్రమాలను చేయాలన్నారు. తాగునీరు, నీటి సంరక్షణ నిర్మాణాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రతి 1000 మంది జనాభాకు ఒక కమ్యూనిటీ సోక్ పిట్, 10 వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని పట్టణ ప్రాంతాలలో వార్డుకు 5 చొప్పున నిర్మించాలన్నారు. డ్రైడే ఫ్రైడే, సీజనల్ వ్యాధులపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్, స్ప్రే చేయాలని గ్రామపంచాయతీ, మున్సిపాలిటి వాహనాలకు జిపిఎస్ మిషన్లు ఏర్పాటు చేయాలని వారసత్వ చారిత్రక కట్టడాలను సంరక్షించాలని ఆదేశించారు. సోమవారం ప్రారంభించే ప్రారంభ కార్యక్రమానికి ఆయా నియోజకవర్గాలు, మండలాలు గ్రామాలలో పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులందరిని ఆహ్వానించాలని ఏర్పాట్లన్ని ఆదివారమే పూర్తి చేయాలని ప్రత్యేకించి నియోజకవర్గ నోడల్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యమ్రంలో మహిళ సంఘాల సభ్యులు, ఉపాధిహామీ పథకం కూలీలు, యువత, విద్యార్థులు, ఆశా, అంగన్‌వాడీలు అందరిని భాగస్వాములు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని ఇందుకు మీడియాను సైతం భాగస్వామ్యం చేయాలని సూచించారు. కళాజాత ద్వారా ప్రజలకు ప్రచారం కల్పించాలన్నారు. 5 రోజుల పాటు పూర్తి నిబద్ధతో కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారుల సేవలు తీసుకోవాలన్నారు. అన్ని స్థాయిలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.



## గ్రామాభివృద్ధిలో నేను సైతం..ప్రజా సేవ లక్ష్యంగా..దూసుకెళ్తున్న సురేష్‌నాయక్



**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**

తనకు జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేందుకు తనవంతుగా ఏదో చేయాలనే మహా సంకల్పంతో, గ్రామస్తుల, మిత్రులసహకారంతో పదవులతో పని లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్నారు వాంకుడోతు సురేష్‌కుమార్. అయన చేసే ప్రజాసేవ కార్యక్రమాలుపలువురిని అకట్టుకుంటున్నాయి. మిర్యాలగూడ మండలం సామ్యతండాకు చెందిన వాండోతు సురేష్‌నాయక్ యువజన కాంగ్రెస్ నాయకుడిగాగ్రామంలో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తన సొంత ఖర్చులతో పారిశుద్ధ్యం, వీధిలైట్లు తదితర మౌలిక వసతుల కల్పతో పాటుఅపదలో ఉన్న అపన్నులకు అభయహస్తం అందిస్తూ పలువురి మన్నలు పొందుతున్నారు. అయన చేసే సేవ కార్యక్రమాలకు వెన్నుదన్నుగా స్నేహితులుధానావత్ కొండల్, లక్పతి, లక్ష్మి, కేతావత్ లస్కర్, రాములు, శంకర్, కిషన్‌లు ప్రోత్సహిస్తూ గ్రామాభివృద్ధిలో పాల్గొంటున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### వన మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్అర్

**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారంమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అధ్వర్యంలో చేపట్టిన నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి వెళ్లే రహదారి వద్ద గల వైష్ణవిఫుడ్‌ప్రొడక్స్ అధ్వర్యంలో250 మొక్కలు నాటి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వన మహోత్సవాన్ని ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రారంభించారు. రైస్‌మిల్లర్లు 25వేల మొక్కలు ఊసిరి, నేరడు తదితర పండ్ల మొక్కలతో పాటు కాలుష్యం నియంత్రించే మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్



అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామికవేత్త కర్నాటి ప్రభాకర్,కర్నాటి లక్ష్మినారాయణ, రేపాల మధుసూదన్, చిల్లంచర్ల శ్రీనివాస్, గుడపాటి నవీన్, లింగయ్య, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, బిఎం నాయకుడు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే బిఎల్అర్

**-వజీరాబాద్, ముల్కలకాలువ మేజర్‌లకు నీటి విడుదల**



**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభవాతవార్త**

నాగార్జునసాగర్ ఎడమకాలువ మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వజీరాబాద్, ముల్కలకాలువ మేజర్‌ల వద్ద మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్అర్) డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఇరిగేషన్ సీఈ నాగేశ్వర్‌రావు, నల్లగొండ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మండల అధ్యక్షులు బసవయ్యగౌడ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల పక్కదోవ చర్చ గోష్టిలో మేధావుల సూచన

**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**



విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్, మంచి చెడులు గురించి పట్టింపు లేనితనంతో విద్యార్థులు పక్కదోవ పడుతున్నారని టిటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌కస్తూరి ప్రభాకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్‌లు అన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో అదివారం మిర్యాలగూడలో జరిగిన విద్యాలయాల్లో విద్యార్థుల వింత పోకడలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కర్తవ్యం అనే అంశంపైమేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో జరిగిన చర్చగోష్టిలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మక్లనాయక్, గణేష్, చిలుకూరి శ్యామ్, శ్రీనివాస్, బక్క శ్రీనివాసాచారి, కోలా సైదులు, దారం మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ పరిశ్రమల కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

**మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త**

మండలంలోని రామాపురంలో ఆదివారం జరిగిన మండల స్థాయి సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమావేశంలో సీఐటియు జిల్లా నాయకులు, మండల సిపిఎం కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమల్లో కాంట్రాక్టర్ల పరిధిలో పని చేస్తున్న కార్మిక ఉద్యోగులందరికీ నెలకు రూ.36 వేల చొప్పున న్యాయ పరమైన వేతనాలు ఇవ్వాలని, కార్మిక కుటుంబాల సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కార్మి క సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు తండా కార్యదర్శిగా షేక్ మోసిన్

**మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త**

మండలంలోని ఎరగట్టు తండా గ్రామ పంచాయితీలో బదిలీపై నూతనంగా వచ్చిన షేక్ మోసిన్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. మంగలికుంటతండా గ్రామ పం చాయితీలో నాగలక్ష్మి, నల్లబండగూడెం గ్రామపంచాయితీకి బండి రామకృష్ణ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ప్రజా ప్రతి నిధు లు అన్ని పార్టీల ముఖ్య నాయకులు నూతనంగా బాద్యతలు చేపట్టిన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతినిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండా లని, ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కార్యదర్శులు సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్య క్రమాలలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## తొలి ప్రయత్నంలోనే గెజిటెడ్ ర్యాంకు ఉద్యోగం

**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**



తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి, క్రమశిక్షణ, పట్టుదల, అత్మ విశ్వాసంతో తొలి ప్రయత్నంలోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించారు దారం అఖిల. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ మండల బి.అన్నారం గ్రామానికి చెందిన దారం పండరి-పద్మ దంపతుల కువ ఉస్మానియా ఇంజనీరింగ్ కళా శాల లో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే ఇటీవలప్రకటించిన ఎఈఈ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖలో ప్రజా అరోగ్య విభాగంలో సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఉద్యోగం సాధించారు. త్రిపురారం మండలం మాటూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాద్యాయుడిగాపనిచేస్తున్న తండ్రి పండిరితో పాటు పలువురు అమె ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

**మిర్యాలగూడ, అగస్టు 4 ప్రభాతవార్త**



ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిసర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. అదివారం యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం భవనం మిర్యాలగూడలో పధోన్నతి పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన చిమట మదార్‌యాదవ్, పధోన్నతి పొందిన కొండ లింగయ్య,పసుల కాశీయాదవ్, చిర్ర మల్లయ్య, కుర్ర బిక్షం, సాయిబాబా, నాగరాజు, చిమట సైదమ్మ, గొట్టే నాగేంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొదిల వెంకన్నయాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి అర్వ అశోక్, డొంకల వెంకటేశ్వర్లు,పట్టణప్రధానకార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రవి, మెండె వెంకట్, కుర్ర ప్రసాద్, గంగుల బిక్షంయాదవ్, దారం నాగరాజు,దొంగరి సైదయ్య, జంగా లక్ష్మణ్‌యాదవ్, బొడ్డు బంగారు, బొడ్డు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయాభివృద్ధికి కృషి చేస్తా

**మిర్యాలగూడ అగస్టు 4 ప్రభాతవార్త**



ముత్యాలమ్మ దేవాలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు నేర్మటి వెంకట్‌రెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ-2లో గల ముత్యాలమ్మ తల్లి దేవస్థానానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నూకల వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా దోమలపల్లి సైదులు, అకారపు శ్రీదేవి, మల్గిరెడ్డిప్రతాప్‌రెడ్డి, మిరియాల కోటేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శిగా గుమ్మడవెల్లి వేణు, సహాయ కార్యదర్శిగా ఎం.కృష్ణ, కోశాధికారిగా కోమరాజు వెంకన్న, గౌరవ సలహాదారులుగా కట్ట అంజనేయులు, పల్లా శ్రీనుతో పాటు కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకున్నారు.

# నరేంద్రమోడి,మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం

పెన్‌పహాడ్,4ఆగష్టు,(ప్రభాతవార్త):
ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పుకు హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీ ,ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రధాని నరేంద్రమోడీ ,ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల నాయకురాలు బైరెడ్డి లక్ష్మమ్మ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటం న్యాయమైనదిగా పేర్కొంటూ సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు వర్గీకరణ అన్ని రాష్ట్రాలలో అమలు పరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని,ఈ తీర్పుతో మాదిగ జాతి హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు.ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నికల్లో వర్గీకరణ విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఈ విజయంలో సహకరించిన ప్రధానికి బిజెపి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోరాడిన



మందకృష్ణమాదిగకు యావత్ జాతి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు నెమ్మాది నరేష్,మామిడి ప్రవీణ్,తక్కెళ్లపల్లి ప్రభాకర్,ఎమ్మార్పిఎస్ మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు,మామిడి సైదులు,కొండేటి గోపి , బింపంగి నాగరాజు,బీపంగి సైదులు,మామిడి చిన్న ,ప్రశాంత్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపో ఏర్పాటు కోసం అఖిలపక్ష పార్టీల సమావేశం

తిరుమలగిరి ప్రభాతవార్త:
తిరుమలగిరిలో తప్పకుండా బస్సు డిపో ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అఖిలపక్ష ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. బస్సు డిపో సాధన సమితి కన్వీనర్‌గా కడెం లింగయ్యను సభ్యులు ప్రతి పార్టీ నుండి ఇద్దరి నుండి ఐదుగురు వరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుమలగిరిలో బస్ డిపోను ఏర్పాటు చేయాలని, డిపో నిర్మాణం తిరుమలగిరి ప్రజల చిరకాల వాంఛ అని, గతంలో ఏనాడో రావలసిన బస్ డిపో ఇప్పటివరకు రాలేదని, ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బస్ డిపోల ఏర్పాటు సందర్భంగా తిరుమలగిరిలో డిపో ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్‌గా కడెం లింగయ్య, సభ్యులుగా మూల రవీందర్ రెడ్డి, వై.దీన్‌దయాల్, ఎంఆర్పిఎస్ కందుకూరి సోమయ్య, ఎవరెస్ట్ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ముత్తినేని హనుమంతు, అనంతుల శ్రీనివాస్, ఎస్.కె.పాషా, గాదరబోయిన లింగయ్య, గంట బిక్షం



రెడ్డి, దయా యాదవ్, తన్నీరు రాంబాబు, వయ్యముల వెంకన్న, కొండ సోమయ్య, హనుమంతు వెల్పుల లింగయ్య, చిలకల రమేష్, కందుకూరి ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు.

# రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా పల్లెటి లక్ష్మణ్ మాదిగ

ప్రభాతవార్త, సూర్యాపేట:
ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా, నల్గొండ పార్లమెంటు ఇన్చార్జిగా జిల్లా కేంద్రానికి చెందిన పల్లెటి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ సుప్రభాత్ హోటల్లో రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియమక పత్రాన్ని పల్లెటి లక్ష్మణ్ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ ఉద్యమంలో కీలకపాత్ర వహించడం జరిగిందని, ఎమ్మార్పీఎస్ టీఎస్ నుంచి ఏ పిలుపునిచ్చిన



ఉద్యమంలో భాగస్వామ్యం కావడం జరిగిందని, ఉద్యమంలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఎమ్మార్పీఎస్ టిస్ నాయకులకు, కార్యకర్తలకు రుణపడి ఉంటాను అన్నారు. మాదిగల సమస్యలపై పోరాటం చేయడంలో ముందుటారని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త, సూర్యాపేట:
రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై వచ్చి ఆదివారం కలిశారు. మద్దిరాల మండలం గుమ్మడివెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. నాటి విద్యార్థులందరూ ఒక చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ స్నేహానుబంధం, నాటి గురువులతో తమకున్న అనుబంధాన్ని, విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులను చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వినోద కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ వేడుకల్లో నాటి ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు,



కె.సత్తయ్య, ఆర్.శ్రీధర్ రెడ్డి, ఎం.ప్రకాష్, రామచంద్రయ్య, వెంకన్న, అంజయ్య, కిరణ్, పూర్వ విద్యార్థులు కోట్ల దామోదర్, బొలిశెట్టి శ్రీకాంత్, రుద్ర శ్రీనివాస్, గుణగంటి శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెన్‌పహాడ్,4ఆగష్టు,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి జన్మదినోత్సవం ఈ నెల 7న జరుపుకోనుండగా,జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ ఆవాసం గుడిబండ తండ రోడ్డులో ఆదివారం ఒక్క రోజు క్రికెట్ టోర్నమెంట్‌ను ఆర్గనైజర్ లొడంగి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకన్నయాదవ్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి గ్రామాభివృద్ధికోసం ఎంతో కృషి చేస్తున్నారని వారి ఆధ్వర్యంలో వారి సూచనల మేరకు ముందుముందు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ నెల 7న పుట్టినరోజు జరుపుకోబోతున్న రాజేష్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రజా సేవలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు.ఈ టోర్నమెంట్‌లో 14 టీములు పాల్గొంటున్నాయని ఆర్గనైజర్ లొడంగి విజయ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ నిఖిల్‌రెడ్డి,ఇటికాల రాజేష్,ఎంపైర్ సతీష్,నవీన్,నాగరాజు, బొల్లక అంజాల ు,కె.లింగస్వామి,పి.సంపత్,ఎన్.శ్రవణ్,ఎల్.వినయ్, ్ర క.అశోక్, ఎం.సా యి తేజ,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

పెన్‌పహాడ్,4ఆగష్టు,(ప్రభాతవార్త):



మండలంలోని నాగుల పహాడ్ గ్రామ పంచాయతీ అవాస గ్రామం దుబ్బగూడెంలో ఇటీవల మృతిచెందిన సంకరమద్ది నారాయణవమ్మ,సంరమద్ది మణెమ్మ,ఎదుళ్ల వెంకట్‌రెడ్డి, నారాయణ వీరమ్మ చిత్రపటాలకు మాజీ మంత్రి ,సూర్యాపేట కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి ,వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, నారాయణగూడెం గ్రామశాఖఅధ్యక్షుడు నారాయణ ప్రవీణ్‌రెడ్డి,మాజీ ఎంపిపి మండలి జ్యోతి పిచ్చయ్య,నారాయణ కృష్ణారెడ్డి,ఏపూరి నగేష్,సంకరమద్ది సుదీర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి,రాంరెడ్డి ,జగ్గారెడ్డి,అమృతరెడ్డి,పాపిరెడ్డి,శేఖర్‌రెడ్డి,రేఖ ఇంద్రయ ్య,సుదర్శన్‌రెడ్డి,సుంకరబోయిన సతీష్,వెంకటయ్య, ఇంద్రయ్య,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ మొండి వైఖరిపై చేనేతలు ఉద్యమించాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త): చేనేతలపై ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తీరందాస్ ధనుంజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వలకాటి రాజకుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎలిమినేటి కుమార్, బింగి నరసింహలను జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నియమించడంతో తాము పద్మశాలి ఐక్యత కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సిద్దుల పద్మ, వీర మోహన్, గుజ్జా అశోక్,




సేవా సంఘం అధ్యక్షులు, అమృత ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మోటకొండూర్ ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని 49 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన చంద్రగిరి స్వామి కుటుంబానికి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, బుగ్గ మహేష్, బాల్ద రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్దులు, బీరకాయల రాములు, జూకంటి మధు, భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ బాధితులకు సహాయాన్ని అందించి అండగా నిలువండి

వలిగొండ ప్రభాతవార్త: ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి మరణించిన 300పైగా కుటుంబాలకు, గాయాలపాలై వైద్యాన్ని అందుకుంటున్న క్షతగాత్రులకు, నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం పులిగిల్ల గ్రామంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. క్షతగాత్రులకు, నిరాశ్రయులందరికీ అండగా నిలవాల్సిన అవసరం ప్రస్తుత సమయంలో ఉందని, వారిని ఆదుకునేందుకు సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 4,5 తేదీల్లో విరాళాల సేకరణ నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. సీపీఎం పార్టీ సేకరించిన విరాళాలను జిల్లా, రాష్ట్ర కమిటీల ద్వారా కేరళ బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, సీపీఎం నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డమాని వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి,



ఈర్ల రమేష్, మారబోయిన ముత్యాలు, వడ్లకొండ శంకరయ్య, బొడ్డ రాములు, వడ్డేమాన్ మధు, వేముల నాగరాజు, వరికుప్పల శంకరయ్య, వేముల అనిల్, వేముల నర్సింహా, వరికుప్పల బాబు, వేముల టెండూల్కర్, వేముల జ్యోతి బాబు, దయ్యాల నరసింహ, వనం యాదయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. లింగయ్య సావిత్రిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ఠ మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, బెజగం సాయి, మార్త జగదీశ్వర్, బుదమ సత్యనారాయణ, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు



శ్రీను, మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సిములు, పులిగిల్ల శ్రీనివాసులు, బుదమ నవీన్, నిశాంత్, యశ్వంత్, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు.

# వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



అమావాస్య సందర్భంగా ఆదివారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులు, మాజీ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తెలంగాణ కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా, తెలంగాణ కోశాధికారి నారాయణ, జిల్లా అధ్యక్షులు సరాపు సంతోష్, కుక్కుటపు చంద్రశేఖర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు చీకటిమల రాములు గుప్తా, కోశాధికారి జంగాల హనుమంతరావు, అర్థం నవీన్, బిజ్జాల శ్రీనివాస్, ఆగిరి అవినాష్, తడక మురళి, అన్నదాత కోకల సందీప్, మంచుకొండ వినోద్, ఉమా మహేశ్వర్, ఆరూరు రవికాంత్, బచ్చు రంగ లక్ష్మణ్, మంచిగంటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లు పట్టుకున్న పట్టణ పోలీసులు

వలిగొండ ప్రభాతవార్త: విశ్వాసనీయ సమాచారం మేరకు వలిగొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న పాన్ షాపులో నిషేధిత గుట్కా, టొబాకో ప్యాకెట్లను ఆదివారం స్థానిక పోలీసులు పట్టుకోవడం జరిగింది. వివరాలు గులాం సైదాని పాన్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అక్రమ ఆర్జనే దహంగా నిషేధిత గుట్కా టొబాకో ప్యాకెట్లు విక్రయిస్తూ ఉన్నాడు. అతని వద్ద నుండి సుమారు 700 ప్యాకెట్లు వివిధ కంపెనీలకు చెందినవి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు నివేదిక అందించడం జరిగినట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు.



# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడిగే పెంటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడిపల్లి శ్రవణ్ కుమార్, రఘునాథపురం అధ్యక్షులు బింగి రమేష్, యువజన విభాగం నాయకులు బల్ల యాదేశ్వర, కలకుట్ల సంపత్, కటకం గణేష్, బల్ల మహేష్, చల్లూరు చిన్న పోచయ్య, కిరణ్, భాను మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రఘునాథపురంలో ఆర్యవైశ్యుల అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతినెల అమావాస్య రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద అన్నదానం నిర్వహించగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



# సులభ్ కాంప్లెక్స్‌కు తాళం

### ఆర్ -3 కాలువలోకి సులబ్ కాంప్లెక్స్ సెప్టిక్ ట్యాంక్

నేరేడుచర్ల ఆగష్టు 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న సులబ్ కాంప్లెక్స్ కు ఎట్టకేలకు ఎన్ఎస్పీ అధికారులు తాళం వేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్- 3 కాలువలోకి సులబ్ కాంప్లెక్స్ నిర్వాహకులు మరుగుదొడ్ల మలం అంతా వదులుతున్నారు. అనేక మార్లు రైతులు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. పరిసర ప్రాంత వాసులు కంపుకొడుతున్నాయని మొత్తుకున్నా వినలేదు. ఆర్- 3 కాలువకు నీరు వస్తుండటంతో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తుండగా దుర్వాసన వస్తుండటంతో ఎన్ఎస్పీ సిబ్బంది అధికారుల ఆదేశానుసారం తాళం వేశారు. రెండు సంవత్సరాలుగా సెప్టిక్ ట్యాంకు తోడకుండా మొత్తం కాలువలోకి వదులుతుండటంతో సమస్య తీవ్రంగా మారింది. సులబ్ కాంప్లెక్స్ నిర్వాహకులు ఆదివారం మధ్యాహ్నం తాళం తీసి సులబ్ కాంప్లెక్స్ నడ పుతుండగా ఎన్ఎస్పీ అధికారుల దృష్టికి



రైతులు తీసుకు వెళ్లారు. మున్సిపల్ అధికారులు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసేందుకు తాళం తీశారని, వెంటనే వస్తామని చెప్పారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి వెంటనే సులబ్ కాంప్లెక్స్ కు తాళం వేయించారు. కమిషనర్ అశోక్‌రెడ్డి వివరణ... సులబ్ కాంప్లెక్స్ కు తాళం వేశామని, రెండు సంవత్సరాలుగా సులబ్ కాంప్లెక్స్ సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయలేదని తెలిసిందని సాగర్ కాలువలోకి మురుగు పైప్‌లైన్ పెట్టారని అది మార్చి కాలువలోకి రాకుండా చేస్తేనే తిరిగి అనుమతిస్తామని తెలిపారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం

### ఉత్సాహంగా స్నేహితుల దినోత్సవం

నేరేడుచర్ల ఆగష్టు 4 ప్రభాతవార్త

స్నేహమేరా జీవితం ..స్నేహమేరా శాశ్వతం అనే పాటను ఆదర్శంగా తీసుకొని నేరేడుచర్ల పట్టణం, మండలంలో స్నేహితుల దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగాజరుపుకున్నారు. యువతీ యువకులు, గృహస్థులు, స్నేహితులకు, పరిసర ప్రాంత వాసులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టి కేకులు కట్ చేసి ఒకరికొకరు స్నేహితుల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్న వారిలో సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మాజీ చైర్మన్ రాచకొండశ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపారవేత్తలు రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, అలక సైదిరెడ్డి, పొలిశెట్టి



వెంకటేశ్వర్లు, గోళ్ల సుధాకర్, పొనుగోటి జంగారావు, యడవెల్లి వెంకటరెడ్డి, కుంకు మోహన్‌రావు, చిలుమల్ల మోహన్‌రావు, పులిజాల వెంకటరమణారావు, మచ్చర్ల గోపాలకృష్ణ, మురారిశెట్టి రమేష్, యర్సింగ్ నారాయణ పాల్గొన్నారు.

# రజక కమ్యూనిటి హాల్‌కు నిధులు కేటాయించాలి

### లాండ్రిషాప్ యూనియన్ నూతన కమిటి ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో రజక కులస్థులకు కమ్యూనిటి హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో హుజూర్‌నగర్ లాండ్రీ షాప్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న దోబీఘాట్ నిర్వహణ రజక వృత్తిదారులకు కేటాయించాలని, ప్రభుత్వ హాస్పటల్స్, వసతి గృహాలు, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లలో రజక వృత్తి చేసుకునే వారికి అవకాశం కల్పించేలా ప్రభుత్వం జీవో తేవాలన్నారు. అనంతరం హుజూర్‌నగర్ లాండ్రీ షాప్ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షునిగా



ఇందిరాల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శులుగా ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్‌తోపాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రేపాకుల కోటయ్య, దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, దుగ్గి సాయిబాబా, వర్మ, రామకృష్ణ, వడ్లా నవు శ్రీను పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 4 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన చిమట సోమలింగం గత కొద్ది రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. సోమలింగం ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న హుజూర్‌నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో పెన్షనర్ల సంఘం ద్వారా ఆదివారం సోమలింగం కుమారుడు శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందుకున్న సోమలింగం రిటైర్డ్ పెన్షనర్ల సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చెన్నా సోమయ్య, చంద్రశేఖర్, ఎం.ఎస్.ఎన్.రాజు, పలువురు పెన్షనర్లు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 4 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ది హుజూర్‌నగర్ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ దివారం పట్టణ ంలోని శ్రీలక్ష్మి నర్సింహ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యల్లారెడ్డి, కుమార్, వెంకటరెడ్డి, వీరయ్య, విమల, వరలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# మేళ్లచెరువు మండల రోడ్ల అభివృద్ధికి రూ.35 కోట్లు నిధులు మంజూరు

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశంలో మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, మాజీ జడ్పీటిసి చాగం రెడ్డి పద్మ గోవిందరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని రోడ్ల అభివృద్ధికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నల మాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.35 కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. పిఆర్ సిమెంట్ నుంచి కిష్టాపురం వరకు రోడ్డు విస్తరణకు రూ.15 కోట్లు, మేళ్లచెరువు నుంచి చౌటపల్లి వరకు రోడ్డు విస్తరణకు రూ.10 కోట్లు, మేళ్లచెరువు నుంచి చింత్రియాల రోడ్డు అభివృద్ధికి రూ.10కోట్లు మొత్తంరూ.35 కోట్లు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈసమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో మండలస్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యములను కాపాడుకునేందుకు పరిశుభ్రతను పాటించాలి

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం ప్రభుత్వ వైద్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి జ్వర సర్వే, వాడ వాడలా ఉచిత వైద్యశిబిరం కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆరోగ్యములను కాపాడుకునేందుకు, ఇంటి పరిశుభ్రత, పశువుల కొట్టాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, దోమలను, ఈగలను పూర్తి స్థాయిలో నివారించి సీజనల్ వ్యాధులకు, విష జ్వరాలకు దూరంగా ఉండాలని కోరారు. త్రాగునీరు పరిశుభ్రంగా ఉండాలని, వేడి చేసిన మంచినీటిని త్రాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆరోగ్య భద్రతకు అన్ని జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగు పట్ల శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆదివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు వరి, పత్తి, మిర్చితోపాటు మార్కెట్‌లో మంచి డిమాండ్, ధరలు ఉన్న ఆయిల్ పామ్ పంటల సాగుపట్ల శ్రద్ధ చూపి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. బిందు సేద్యం, ఎరువులకు, అంతర పంటలకు, ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

# శ్రీసూర్యదేవుని సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఆగష్టు 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ంలో ఆదివారం సందర్భంగా శ్రీసూ ర్యదేవునికి సూర్యనమస్కారములు, సహస్రనామ అర్చనలు, పారా యణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమాల్లో నగరిగిరిధారిని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాజీ సీఎల్పీ నేత జానారెడ్డికి ఘన సన్మానం

**తిరుమలగిరి సాగర్, అగష్టు 04, ప్రభాతవార్త:**



ఉమ్మడి అంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి వర్యులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అదివారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ధరణి స్థానంలో భూ మాత పోర్టల్‌ను తీసుకొచ్చేందుకు భాగంగా తెలంగాణ శాసన సభ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలట్ ప్రాజెక్టు ప్రకటించినందుకు మాజీ సీఎల్పీ నేతను తిరుమలగిరి (సాగర్) మండల కృష్ణపట్టె కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డికి, మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు ప్రకటించినందుకు ఈ ప్రాంత గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గిరిజన రైతులు జానారెడ్డిని మీరు జానారెడ్డి కాదు జానా నాయక్ అని కూడా గొప్పగా కొనియాడారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజన రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. ఏదైతే ఎన్నికల్లో హామీ ఇచ్చామో అ హామీలను నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మాజీ ఎంపీటీసీలు శౌరినాయక్, హచ్చునాయక్, బీలునాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నాగేందర్‌నాయక్, బిచ్చాలునాయక్, సౌమ్య, తావు, బుజ్జి, రామారావు, కన్నయ్య, యువజన నాయకులు రమేష్, రాజాలు తదితరులు ఉన్నారు.

## మాలల దీక్షల కరపత్రం ఆవిష్కరణ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**




ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే సామాజిక చైతన్య దీక్షలకు మాలలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాల మహానాడు సంబంధిత కరపత్రాన్ని మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం ఆవిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ మావుల మహానాడు అధ్యక్షుడు గంట లక్ష్మణ్ మాట్లాడుతూ.. మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ దీక్షలు ఢిల్లీలో మాల మహానాడు సంఘ నాయకులతో చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తిరుమలగిరి మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు గంట సందీప్, గం యాకూబ్, కాటమల్ల మాణిక్యరావు, గంట, సాలమన్, సోమన్న, పెరుమల్ల జాన్సన్, నవీన్, గడ్డి దిలీప్, మహేష్, సుధాకర్, చిరంజీవి, రమేష్, ప్రకాష్, ప్రేమ్, శాంసన్, రవి, ఆనంద్, అరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదల పార్టీ

## మందుల సామేలు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**




కాంగ్రెస్ పేదల పార్టీ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇప్పటికే రూ.1.50వేల వరకు రుణమాఫీ చేసిందని అన్నారు. త్వరలో లక్షల రుణమాఫీతో పాటు నియోజకవరగనంలోని పేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడైన తనను కాంగ్రెస్ పార్టీ ఆదరించి ఎమ్మెల్యేను చేసిందని కొనియాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే లక్ష్మీదేవికాల్వ గ్రామ అభివృద్ధికి 20 లక్షల నిధులు మంజూరు చేశానని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన నల్లమాద దేవయ్య చౌళ్ళరామారం గ్రామానికి చెందిన గూడెల్లి రాములుకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన పనుమటి పెద్ద రామనర్సమ్మ, బండి మహంకాళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ గ్రామ నాయకులు దామేర్ల వీరయ్య, కన్నెబోయిన గంగరాజు, బొమ్మగాని భద్రయ్య, అక్కనపల్లి నర్సయ్య, పొన్నాల భాస్కర్, మాధ వెంకన్న, అక్కనపల్లి నాగరాజు, పొన్నాల వీరయ్య, కంచుగట్ల వీరభద్రి, ఆకారపు వెంకన్న, నీలగిరి అంతయ్య, దామేర్ల సైదులు, దామేర్ల పిచ్చయ్య, కన్నెబోయిన లింగమల్లు, కన్నెబోయిన నర్సయ్య, పొన్నాల మహేష్, బాసాని చిరంజీవి, బొమ్మగాని రమేష్, అక్కనపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన స్నేహితులం మేమే అంటున్న 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం ఆదివారం హైదరాబాదులో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నా రు. నాగోల్ స్పోర్ట్స్ అకాడమీలో ఆ బ్యాచ్‌కు చెందిన సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నట్లు చెప్పారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఏపూరి సోమన్న

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే కాకుండా గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎన్నో పాటలు రచించి పాడానని ఆయన తెలిపారు. టీడీపీలో ఉన్న, కాంగ్రెస్‌లో ఉన్న మంచి మంచి పాటలు పాడి ఆదరణ వచ్చిందని ఆయన తెలిపారు. ఆనాటి పాటలు తెలిపారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## స్వాతంత్ర్య సమరయోధుడు మట్టరెడ్డికి నివాళులర్పించిన

**పెన్‌పహాడ్,4ఆగష్టు,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనంతారం గ్రామ మాజి సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు బైరెడ్డి మట్టరెడ్డి(105)గత నెల 26న మృతి చెందగా ఆదివారం బిఆర్ఎస్ నాయకులు,రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజి వైస్ ఎంపిపి మామిడి వెంకన్న,ధూపహాడ్ మాజి సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు,మాజి కిసాన్ సంఘం సభ్యులు ఒంటెద్దు రాఘవరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున,చిటేపు నారాయణరెడ్డి, జినుకల నాగార్జున షేక్ మైబెల్లి ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**పెన్‌పహాడ్,4ఆగష్టు,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో 2006-07లో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కలిసి ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు.సృష్టిలో మధురమైనది, స్నేహం ప్రేమకు ఆలవాలం ,సంతృప్తికి నిలయం,త్యాగానికి ప్రతిరూపంఅని,ఎల్లలు,అవధులులేనిదే స్నేహం అంటూ ఆనందంగా ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా షేక్ గులాం మాట్లాడుతూ తామంతా 2006-07లో పదవ తరగతి పూర్తి చేశామని, ఆనాటి నుండి ఇప్పటివరకు విడిపోకుండా మా స్నేహం నిరాటంకంగా ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా సాగిపోతుందని, జీవితాంతం మా స్నేహం నిలిచిపోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోల్గూరి బాబు,దూకుడు సైదులు,భాస్కర్,గణేష్,కిరణ్, వంశీకృష్ణలతోపాటు వారి మిత్రబృదం పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌బాబు కుటుంబాన్ని పరామర్శించినమాజి మంత్రి

**పెన్‌పహాడ్,4ఆగష్టు,ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేశగాని లక్ష్మణ్ బాబు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం ఆయన చిత్రపటానికి మాజి మంత్రి ,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్‌బాబు లేని లోటు తీరనిదని అన్నారు.కుటుంబాన్ని పరా మర్శించినవారిలో మాజి మార్కెట్ కమిటి చైర్మన్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు,నాయకులు,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిపై కూనంనేని ప్రత్యేక నజర్

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక- తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో రూ.1.36 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆర్అండ్బీ, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విదునయత్ సరఫరాకు సంబంధించిన మర్మతులకు రూ.38 లక్షలు కేటాయించారు. ఆస్పత్రి మరమ్మతులు, దయాలసిస్ కేంద్రం, ఆపరేసన్, ఐసీయూ గదులు పూర్తి స్థాయి మరమ్మతులు, సౌకరానయల కల్పనకు రూ.50 లక్షలు, పారిశుధ్య పనుల పరిష్కారానికి డ్రైనేజీ నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ.48 లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం కాను9న్నాయి. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ.48 లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అ ందుబాటులోకి తెస్తానని కూనంనేని తెలిపారు.

## నేడు మండలంలో మంత్రి పర్యటన

**మఠంపల్లి ఆగష్టు 4 ప్రభాతవార్త**

రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య మంజునాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయ ం 9గం.లకు మండలంలోని బక్కమంతులగూడెం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపనకు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాని ్న విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తండాలకు అందని మిషన్ భగీరధ నీళ్లు

**మఠంపల్లి ఆగష్టు 4 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ భగీరధ నీళ్ల మండలంలోని తండాలలో సరిగా సరఫరా కాక తండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు భీముడు నాయక్ మాట్లాడుతూ మండలంలోని రాంచంద్రాపురంతండా, భోజ్యతండా, భీమ్లతండా, కృష్ణతండా, గుర్రంబోడుతండాలకు మిషన్ భగీరధ నీళ్ల సరిగా అందడం లేదని తండాలలో నెలకొన్ని ఉన్న మంచినీటి సమస్యను సంబంధిత ఏఈ, డీఈలకు విన్నవించినా నేటి వరకు సమస్యను పరిష్కరించలేదన్నారు. అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి తండావాసులకు మంచి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన కో రారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మోత్కుపల్లి నవీన్ కుమార్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి నవీన్ కుమార్ మాదిగను నియమిస్తూ ఆదివారం పత్రం అందజేశారు. మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, దుబ్బ రామకృష్ణ మాదిగ పత్రం అందజేశారు. మోత్కుపల్లి నవీన్ మాదిగ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగకి, జిల్లా అధికార ప్రతినిధి, సందెల శ్రీనివాస్ మాదిగకి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, ఎర్రగుంట ప్రభాకర్కు, ఎంఈఎఫ్ జిల్లా ఇన్చార్జి ఇంజ మహేష్కు, ఎమ్మార్పీఎస్ జిల్లా, రాజాపేట మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన స్నేహితులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సంద ర్భంగా వాసాలమర్రి గ్రామా శివారు ప్రాంతంలో గల పలుగల మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ధర్మేందర్, బాబు, రాము, చంద్రకాంత్, ఇమ్రాన్, జగదీష్, ఆంజనేయులు, సురేష్, నరహరి, విజయ్, వీరచారి, రాజు, శ్రీనివాస్, ఉస్మాన్, సంతోష్, మహేష్, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు4 - ప్రభాతవార్త:**

నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొంటున్నందున సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు కలెక్టరేట్కు రావొద్దని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ముస్లీం ఖబరస్తాన్కు కేటాయించిన స్థలాన్ని స్వాధీనపర్చాలి

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**




కొత్తగూడెం పట్టణంలోని ముస్లీం ఖబరస్తాన్కు అలాగే చుంచుపల్లి మండలంలో ముస్లీం ఖబరస్తాన్కు కేటాయించిన స్థలాలను వెంటనే ముస్లీం సమజానికి స్వాధీనం చేయాలని అహాలే సున్నత్వల్ జమాత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం ప్రభుత్వాన్ని కోరారు. సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కరీం మాట్లాడుతూ... గత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చొరవతో ఈ రెండు ప్రాంతాల్లో కేటాయించిన ఖబరస్తాన్ స్థలాలకు సంబంధించిన ప్రొసీడింగ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిందని, కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్న ఈ ప్రొసీడింగ్స్ను వెంటనే ముస్లీం సమాజానికి అప్పగించాలని, తద్వారా రెండు ప్రాంతాల్లో ముస్లీంల గ్రేవ్ యార్డు సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ ఖాద్రీ, ఖమర్, హుస్సేన్ ఖాన్, షమీుద్దీన్, కీమత్ మియా, షేక్ నయీం, చిష్తీ, అడ్వకేట్ సాధిక్పాషాలు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న 'తోట'

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**



మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలుస్తూ మహిళా కాంగ్రెస్ను జిల్లాలో ఒక భక్తిగా తయారు చేసిన ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న ప్రముఖ పాత్ర పోషించారు. పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా కానీ కాంగ్రెస్ పార్టీ ఆదేశించన కార్యక్రమాలను తూచాతప్పకుండా చేస్తూ బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలను నిర్బంధాలను, అణిచివేతలను, అక్రమ కేసులను ఎదురొడ్డి నిలిచి మహిళా కాంగ్రెస్ 240 కార్యక్రమాలను ఈ మూడు సంవత్సరాల కాలంలో చేపట్టిన మహిళా కాంగ్రెస్కు ఎనలేని గౌరవాన్ని తీసుకొచ్చారు. ఆమె మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి మూడేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ కూరా శ్రీధర్ అన్నారు. ఈ రోజుల్లో ఒక్కరోజు ఉపవాసం చేయాలంటేనే చాలా కష్టం లాంటిదని, అలాంటిది 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులు అయినా పొట్టి శ్రీరాములు పేరు మార్పు చేయడం చాలా బాధాకరమన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు ఆమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు, ఆ మహనీయుడు జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టుకొని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారిని సముచిత రీతిలో గౌరవించుకున్నామన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదని, సురవరం ప్రతాప్రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చరస్మరణీయమని, అందులో ఎంత మాత్రము సందేహం లేదని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజేప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

**కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలోని అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ జిల్లా అద్యక్షుడు కేవీ రంగాకిరణ్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లోని ప్రజలు విష జ్వరాలబారిన పడ్డారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయాలని, అదే విధంగా రైతులకు ఎటువంటి శరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద రైతులకు కూలీలకు కౌలు రైతులకు పెట్టుబడి సాయం తక్షనమే అమలు చేయాలని, వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ను అవమానపరిస్తే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దళితులకు, గిరిజనులకు అనేక పథకాలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త ప్రరజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. మూడవసారి ప్రధానమంత్రి అయిన మోడీ రాబోయే రోజుల్లో భారతదేశంలో అన్ని రంగాల్లో అభివృదినద చెందిన దేశంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మీ, కుంజా ధర్మా, చిలుకూరి రమేష్, తాటిపాముల ఐలయ్య, మడవి రవి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, గుగులోత్ రాంచందర్ నాయక్, బైరి నిర్మల, పోడియం బాలరాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# మేజర్, మైనర్ కాలువలకు చేరిన సాగర్ నీరు

## - వరినాట్లకు సిద్ధమైన అన్నదాతలు

*నేరేడుచర్ల ఆగష్టు 4 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా విడుదల చేసిన నీరు ఎడమ ప్రధాన కాలువ నుంచి ఆదివారం మేజర్, మైనర్ కాలువలకు చేరుకుంది. ఈ సంవత్సరం ఊహించని విధంగా కృష్ణ పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు కృష్ణానదిపై ఉన్న అన్ని ప్రాజెక్టలకు సమృద్ధిగా నీరు చేరింది. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి ఈనెల 2న రాష్ట్ర మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. దీంతో నేరేడుచర్ల మండలంలోని ఎడమ కాలువకు నీరు ప్రవేశించి ఆ కాలువ ద్వారా మేజర్, మైనర్ కాలువలకు నీరు సరఫరా అవుతుంది. మేజర్, మైనర్ కాలువల ద్వారా నీరు ప్రవహించి పంట పొలాలకు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయకట్టు ప్రాంతాల్లో బావులు, బోర్లు, నీటి వసతి ఉన్న రైతులు





నారుమడులు పెంచుకున్నారు. సాగునీరు విడుదల కావడంతో ఈ రైతులు వరినాట్లకు సన్నాహాలు చేసుకుంటున్నారు. కొంతమంది రైతులు ప్రాజెక్టలకు నీరు చేరుతున్న విషయాన్ని గమనించి కొంత మేరకు వరినాట్లను సైతం వేశారు. నారుమడులను పెంచని రైతులు నేరుగా వడ్లను చల్లి సాగు చేసే పనిలో నిమగ్న మయ్యారు. గత సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన ప్రాజెక్ట్ లోకి నీరు చేరక సాగునీరు విడుదల చేయలేదు. నీటి వసతి ఉన్న రైతులు మాత్రమే సాగు చేశారు. ఈ సంవత్సరంఇప్పటి వరకు ఆయకట్టు ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురవక పోవడంతో చెరువుల్లోకి సైతం నీరు చేరక భూగర్భ జలాలు అడుగంటాయి. బావులు,బోర్లలో సైతం నీరు లేక వానాకాలం పంటపై అన్నదాతలు సందిగ్ధంతో ఉండగా ఊహించని విధంగా కృష్ణ పరివాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాజెక్ట్‌ల్లోకి నీరుచేరిసాగు నీరు విడుదల కావడంతో రైతులు ఉత్సాహంగా వ్యవసాయ పనులు చేపడుతున్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఆదివారం ఆయన నల్గొండలోని తన కాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 30 మంది మహిళలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాక్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రకాల శిక్షణలను ఇవ్వడం జరుగుతున్నదని, ప్రత్యేకించి టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు వారి కాళ్ళపై వారు నిలబడేలా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించేందుకుగాను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తున్నామని అది త్వరలోనే పుర్తవుతుందని చెప్పారు. కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ తీసుకున్న మహిళలు కష్టపడి పని చేస్తే రోజుకు 500 నుండి 1000 రూపాయల వరకు సంపాదించుకోవచ్చని, దీని ద్వారా స్వయం ఉపాధి కలుగుతుందని అంతేకాక వారి కాళ్ళపై వారు నిలబడవ చ్చని అన్నారు. చదువుకున్న యువత ఖాళీగా ఉండకుండా ఏదో ఒక రంగంలో శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందాలని, తద్వారా కుటుం బాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాక్ నల్గొండ కేంద్రం ఇంచార్జి అశోక్, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ పాల్గొన్నారు.

# శ్రావణ మాసం వచ్చింది, సందడి తెచ్చింది

మొదటి పేజీ తరువాయి

మూడంతో మూడు నెలలు నిలిచిపోయిన శుభ కార్యక్రమాలు సోమవారం నుంచి మళ్ళీ ప్రారంభం కానున్నాయి. ఈనెల 5వ తేది నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. ఈనెలలో పండగలు చాలా ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 27 నుంచే మొదలైన శుక్ర పాఢ్యమి జులై ఆరోతేదిన ఆషాడ శుద్ధ పాఢ్యమి వరకు ఉంది. ఇది ఉండగానే మే 5వ తేది నుంచి గురు మౌఢ్యమి మొదలైంది. దీంతో మూడునెలలు కార్యక్రమాలు లేకపోవడంతో వాటిపై ఆధారపడే వృత్తిదారులు, వ్యాపారులు ఉపాధికి ఇబ్బంది పడ్డారు. మంట పాలు అలంకరణ చేసేవారు మొదలుకొని పురోహితులు, ఫోటోగ్రాఫర్లు, ఈవెంట్ల నిర్వాహకులు, వస్త్ర దుకాణాలు, కిరాణాలు, పూలు, పండ్లు పండ్ల వ్యాపా రాలు, ప్రింటింగ్‌ప్రెస్‌లు, నగల దుకాణాల యజమానులు, క్యాటరర్లు వంటి వారికి గట్టిదెబ్బ తగిలింది. శ్రావణంతో వారికి శోభ కలగనుంది.

**కార్యక్రమాలు ఇలా....**

శ్రావణం మాసం సెప్టెంబర్ 3తో ముగుస్తుంది. కానీ అమవాస్య ముందు ఈనెల 31వరకే కార్యక్రమాలను ముగించుకోవాలని పండితులు చెబుతున్నాయి. 8,9,10,11,15,17,18,22,23,24,28,30 తేదిలలో వివాహ ముహూ ర్తాలున్నాయి. శంకుస్థాపనలు, గృహప్రవేశాలకు ఇప్పటికే చాలా మంది శుభముహూర్తాలు నిర్ణయించేశారు.

**పూజలు... పండుగలు**

ఈనెల 8న నాగుల చవితి, 9న నాగుల పంచమి, 16న వరలక్ష్మివ్రతం, 19న రాఖీ పౌర్ణమి, 27న కృష్ణాష్టమి ఉన్నాయి. 5,12,19,26, సెప్టెంబర్ 2 తేదీలలో శ్రావణ సోమవారాలు, 9,16,23,30 తేదీలలో శుక్రవారాలు, 10,17,24,31 తేదీలలో శనివారాలు ఉన్నాయి. ఈరోజుల్లో పూజలు, కార్యక్రమాలతో ప్రజలు బిజీగా గడిపే అవకాశం ఉంది. సోమవారాల్లో శివుడిని, శుక్రవారం లక్ష్మిని, శనివారాలలో విష్ణువును పూజిస్తే చక్కటి ఫలి తాలు వస్తాయన్నది ప్రజల్లో నమ్మకమని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామ ఆలయ అర్చకులు భోగ మహేష్ చెబుతున్నారు.

# మండల వాసికి ఏఈఈ ఉద్యోగం

*నాగారం 04 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రానికి చెందిన కందుకూరి సోమశేఖర్ కుమారుడు కందుకూరి భానుతేజ పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌లో ఏఈఈ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కుమారుడు ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రుల కలను సహకారం చేసిన కుమారున్ని అభినందించారు.

# రహదారులకు కలగనున్న మహర్దశ

మొదటి పేజీ తరువాయి



నిధులు మంజూరు చేయించారు. మంత్రి ఉత్తమ్ కుమార్, పద్మావతీ రెడ్డి అభిష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కోదాడ పట్టణంలో విస్తరించిన పూర్వ 9వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణతో పాటు ఆ రహదారిని పటిష్టంగా మార్చేందుకు గాను సుమారు 8.4కిలో మీటర్లకు 18 కోట్ల నిధులు విడుదల చేయిం చారు. అంతే గాకుండా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇటు తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు ఉన్న 24 కిలోమీటర్ల రహదారిని విస్తరించేందుకు గాను 80 కోట్లు నిధులు విడుదల అయ్యాయి. ఇప్పటికే 7 మీటర్ల వెడల్పు ఉన్న ఈ రహదారిని పది మీటర్లకు పెంచి జాతీయ రహదారితో సరి సమానంగా ఈ రహదారి నిర్మాణం జరిగేలా అనుమతులు మంజూరు అయ్యాయి. తెలంగాణా-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ ఈ రహదారిని నిర్మించనున్నారు. ఇది పూర్తి అయితే ఇకపై అంతర్ రాష్ట్రాల మధ్యన రవాణా సులభతరమౌతుంది. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని అంతర్గత రహదారుల మీద పూర్వంలో కట్టిన చిన్న చిన్న కల్వర్టులను విస్తరించి పెరిగిన రద్దీకి అనుగుణంగా హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణాలకు గాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 35.9కోట్లు మంజూరు చేయించారు. తాజాగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన(జీఓ నెంబర్ 666)లో మంజూరీ అయిన నిధులతో నిర్మించ తలపెట్టిన రహదారుల విస్తరణ, హై-లెవల్ బ్రిడ్జిల నిర్మాణాల వివరాలిలా ఉన్నాయి. హుజర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండల కేంద్రం నుండి చారిత్రాత్మక జాన్ పహాడ్ మార్గం మధ్యలోని వరదాపురం ఊరి చివరన ఒకటి, అదే మార్గంలో ఉన్న రాఘవాపురం వద్ద నిర్మించ తలపెట్టిన హై-లెవల్ బ్రిడ్జిలకు 17.50 కోట్లు,, అదే నియోజకవర్గ పరిధిలోని అమరవర-అలింగాపురం మార్గం మధ్యలోని చెన్నాయిపాలెం వద్ద నిర్మించ తలపెట్టిన హై లెవల్ బ్రిడ్జికి 11.50 కోట్లు, గరిడేపల్లి మండలం కీతవారిగూడెం-వెల్దండ గ్రామాల మధ్యలో ఉన్న తాళ్లమొలకాపురం ఊరి చివరన నిర్మించనున్న బ్రిడ్జికి 6.90 కోట్ల రూపాయలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించారు. తాజాగా విడుదల అయిన 232 కోట్ల మొత్తంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గానికి 150.90 కోట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు. అదేవిదంగా పిఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండి కిష్టాపురం క్రాస్ రోడ్ వరకు ఉన్న పది కిలో మీటర్లు రహదారిని డబుల్ రోడ్‌గా విస్తరించేందుకు 15 కోట్లు, మేళ్లచెరువు నుండి చౌటపల్లికి 10 కోట్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయ అరంగ్రేటంతో 1994 నుండి పురోగతి వైపు ప్రయాణిస్తున్న మేళ్ల చెరువు మండల కేంద్రం నుండి చింత్రియాల వరకు అవే రహదారి విస్తరణ పనులకు 10 కోట్లు నిధులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు. ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న పిడబ్ల్యూడీ అధీనంలో ఉన్న రెడ్లకుంట రహదారిని సుమారు 8.4 మీటర్ల విస్తరణకు గాను 20 కోట్లు, ఆకుపాముల రత్నవరం 7.5కిలో మీటర్ల విస్తరణకు గాను 16 కోట్లు, పిడబ్ల్యూడి అధీనంలోని కూచిపూడిలో 5.2 కిలోమీటర్లకు 12 కోట్లు, అదే కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు నుండి జెర్రిపోతులగూడెం వరకు 3 కిలోమీటర్లకు 8 కోట్లు, తోగార్రాయి నుండి శీతల తండా వరకు జరిగే రహదారుల పునర్ వ్యవస్థికరణ పనులకు 8 కోట్లు మొత్తం కోదాడ నియోజకవర్గానికి కోదాడ పట్టణంలోని పూర్వ జాతీయ రహదారి విస్తరణతో కలుపుకుని మొత్తం 82 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ప్రత్యేక జీవో విడుదల చేసింది. ముందెన్నడూ లేని రీతిలో ఇంత పెద్ద మొత్తంలో ఏకకాలంలో 232.90కోట్లు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ రెండు నియోజకవర్గాలపై కెప్టెన్ దంపతుల అభివృద్ధి మార్క్ అంటే ఇదీ అనీ.. మరో మారు రుజువు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అటు కోదాడ ఇటు హుజర్నగర్ నియోజకవర్గాల ప్రజలు అభినందిస్తున్నారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలో నేడు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం సమీక్షలు చేయనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ను రూపొందించి సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. పూర్తయిన అభివృద్ధి పనులు, మంజూరైన నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చర్చించనున్నారు.